TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana



రక్తదాన సంధానకర్త ప్రాణదాత 2లో.

సంపుటి: 15 సంచిక: 93 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ గురువారం 115-05-2025 పేజీలు :8 వెల,రూ : 2.00

### 2026 మార్చి 31 నాటికి నక్సలైట్లను

# అణచివేస్తాం

2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులు పూర్తిగా అంతమవుతారని సెంట్రల్ రిజర్వ్‌డ్ పోలీస్ ఫోర్స్ డీజీ జీపీ సింగ్ తెలిపారు. దీనికి కట్టుబడి ఉన్నామని అందుకే భారీ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామన్నారు. 2014లో ప్రారంభమైన మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ 2019 నుంచి తీవ్రమైందన్నారు. 2014లో మావోయిస్టు ప్రాబల్యం అధికంగా ఉన్న జిల్లాల సంఖ్య 35 ఉండగా, 2025 నాటికి ఆరుకు తగ్గిందని తెలిపారు. అలాగే నక్సల్ ప్రభావిత జిల్లాల సంఖ్య 126 నుంచి18కి తగ్గిందన్నారు. 2014లో 1,080 నక్సలైట్ హింస సంఘటనలు జరిగాయని, 2024లో అది 374కి తగ్గిందని వెల్లడించారు. 2024లో 928 మంది మావోయిస్టులు భద్రతా దళాల ముందు లొంగిపోయారని, ఈ ఏడాది ఇప్పటివరకు మరో 718 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు.

### ప్రాజెక్టు ఎలా కట్టకూడదో

# కాళేశ్వరంను చూసి నేర్చుకోండి



సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ (తెలంగాణ వాణి)

మూడేళ్లలో కుప్పకూలిన ప్రాజెక్టు భూ ప్రపంచంలో కాళేశ్వరం మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జలసౌధలో జరిగిన కొలువుల పండుగ కార్యక్రమంలో ఉద్యోగాలు సాధించిన వారికి నియామక పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్లు మన నాగరికత.. నీళ్ల కోసమే తెలంగాణ ఉద్యమం పుట్టిందని .. నీళ్ల కోసం మొదలైన మన ఆకాంక్షనే రాష్ట్రాన్ని సాధించి పెట్టిందని గుర్తు చేశారు. ఇది ఉద్యోగం కాదు.. ఒక భావోద్వేగం.. ఆ భావోద్వేగానికి మీరే ప్రతినిధులని తెలిపారు. భావోద్వేగంతో కొన్ని పార్టీలు రాజకీయ లబ్ది పొందాయి .. 2 లక్షల కోట్లు ఖర్చుపెట్టినా తెలంగాణలో ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు పూర్తి కాలేదని తెలిపారు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా ప్రాజెక్టులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? మేధావులు, ఉద్యోగులు ఈ విషయంపై ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తుందిని.. అందుకే నీటిపారుదల శాఖలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నామన్నారు. ఈ పదిహేను నెలల్లో ఒక నీటిపారుదలశాఖలోనే 1161 ఉద్యోగా ఖాళీలను భర్తీ చేశామని తెలిపారు. అత్యంత ప్రాధాన్యమైన శాఖ నీటిపారుదల శాఖ అందుకే ఆనాడు ఇరిగేషన్ ప్రాధాన్యతగా తీసుకుని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు కట్టారన్నారు. గతంలో కట్టిన సాగునీటి ప్రాజెక్టులు ఎన్ని ఉపద్రవాలు వచ్చినా ఇప్పటికీ చెక్కు చెదరలేదని.. కానీ కాళేశ్వరం మూడేళ్ళలోనే కట్టడం, కూలడం రెండూ జరిగిపోయాయని విమర్శించారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో 50 వేల ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేకపోయారని తెలిపారు. కట్టిన మూడేళ్లలో కుప్పకూలిన ప్రాజెక్టు భూ ప్రపంచంలో కాళేశ్వరం మాత్రమేనని ఎద్దేవా చేశారు. ఎలా కట్టకూడదో, ఎలా కడితే ప్రజలకు నష్టం జరుగుతుందో అనే దానికి ఉదాహరణ కాళేశ్వరం అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కట్టిన చోట కనీసం సాయిల్ టెస్ట్ చేయలేదని.. 80 వేల పుస్తకాలు చదివిన వ్యక్తి ఇంజనీరుగా మారి కట్టిన కాళేశ్వరం పరిస్థితి ఇది అని విమర్శించారు. ఇంజనీర్ల పని ఇంజనీర్లే చేయాలి.. రాజకీయ నాయకుల పని రాజకీయ నాయకులే చేయాలన్నారు. ఇంజనీర్లు తమ విచక్షణతోనే పనిచేయాలని.. పరిమిత జ్ఞానంతో రాజకీయ నాయకులు చెప్పే మాటలు వింటే నష్టపోయేది మీరేనని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో లోపభూయిష్ట నిర్మాణాలతో ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఎప్పుడు ఏది కూలుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు.

### ఎవరి నిర్లక్ష్యంతో ఎస్ఎల్బీసీ పూర్తి కాలేదో అందరికీ తెలుసు

తెలంగాణ ప్రజల బిగ్గెస్ట్ సెంటు మెంట్ నీళ్లు నీళ్లు అందించే సాగునీటి ప్రాజక్టుల నిర్మాణంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎసెల్బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గ్రూప్ వన్ నియామకాలను అడ్డుకోవడం వెనక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో తెలుసని త్వరలోనే గ్రూప్స్ ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తామన్నారు.

### నేడు కాళేవ్వరం ఘాట్‌ను

# ప్రారంభించనున్న సిఎం రేవంత్‌రెడ్డి



జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా (తెలంగాణ వాణి)

కాళేశ్వరంలో నేడు ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమం వద్ద సరస్వతీ ఘాట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. ఈ పుష్కర ఘాట్ ప్రారంభం అనంతరం, కాళేశ్వర త్రివేణీ సంగమంలో ముఖ్యమంత్రి పుణ్యస్నానం ఆచరిస్తారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు కూడా ఈ పుష్కరాల్లో పాల్గొంటారు. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ అరుదైన సరస్వతీ మహా పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. నేడు (15వ తేదీన) ఉదయం 5 .44 గంటలకు తొగుట ఆశ్రమం పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ సంకల్పంతో పాటు పుష్కర స్నానం చేస్తారు. ప్రతిరోజూ ఉదయం 8. 30 గంటల నుంచి 11 గంటల వరకు యాగాలు నిర్వహిస్తారు. ప్రతిరోజూ సరస్వతీ ఘాట్‌లో 6 .45 గంటల నుంచి 7 .35 గంటల వరకు సరస్వతీ ఘాట్‌లో ప్రత్యేక సరస్వతీ నవరత్న మాలహారతి నిర్వహిస్తారు. పుష్కర్ స్నానం ఆచరించే వారికి తాత్కాలిక టెంట్ సిటీలను ఏర్పాటు చేశారు. వీటితో పాటు రోజూ రాత్రి కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. 12 ఏళ్ల తర్వాత బృహస్పతి మిధునరాశిలోసరస్వతి నదిని కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే 'అంతర్వాహిని' (అదృశ్య నది) గా పరిగణిస్తారు. ఈ పుష్కరాన్ని బృహస్పతి మిథున రాశి (మిథునరాశి)లోకి ప్రవేశించినప్పటి నుంచి 12 రోజుల పాటు స్నానాన్ని ఆచరిస్తారు. బృహస్పతి దేవ గురువు, బృహస్పతి జ్ఞానం, విద్య , ఆధ్యాత్మికతకు అధిపతిగా పరిగణించబడతారు. బృహస్పతిని గురుగ్రహం అని కూడా అంటారు. గురువు ఏడాదికి ఒకసారి తన రాశిని మార్చుకుంటారు. ఒక రాశి నుంచి వెళ్లిన తర్వాత అదే రాశిలోకి అడుగు పెట్టడానికి 12 ఏళ్లు పడతాయి. ఏ రాశిలో సంచరిస్తాడో ఆ రాశి వారికి శుభప్రదంగా ఉంటుంది. ఈ సంవత్సరం మే 14వ తేదీన రాత్రి 10.35 గం మిథునరాశిలోకి బృహస్పతి అడుగు పెట్టనున్నాడు. సరస్వతీ నది అంతర్వాహినిగా కాళేశ్వరం దగ్గర ప్రవహిస్తుంది. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతుందని మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని, కాళేశ్వరం పుణ్యక్షేత్ర ఆలయ అర్చకులు వివరించారు. మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు పుష్కర కాలం ఉంటుందని అర్చకులు తెలిపారు.

### కర్రెగుట్టల్లో 31 మంది

# మావోయిస్టుల మృతి

### సీఆర్‌పీఎఫ్ డీజీ జీపీ సింగ్ వెల్లడి






హైదరాబాద్ (తెలంగాణ వాణి) ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్ట అడవుల్లో 21 రోజుల పాటు నిర్వహించిన ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులను భద్రతా దళాలు మట్టుబెట్టినట్టు సెంట్రల్ రిజర్వ్‌డ్ పోలీస్ ఫోర్స్ డీజీ జీపీ సింగ్ తెలిపారు. ఈ పరిణామం మావోయిస్టుల ముగింపునకు ప్రారంభమని చెప్పారు. బుధవారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. 31 మంది మృతదేహాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయని, వారిలో 28 మందిని గుర్తించామన్నారు. మరణించిన నక్సలైట్లలో 16 మంది మహిళా మావోయిస్టులు ఉన్నట్టు తెలిపారు. ఈ ఆపరేషన్ సమయంలో మావోయిస్టుల మౌలిక సదుపాయాలు కూల్చేశామని దాదాపు 216 రహస్య స్థావరాలు, బంకర్లను ధ్వంసం చేశామని తెలిపారు. భారీగా ఆయుధాలు సైతం స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇప్పటివరకు గుర్తించిన మావోయిస్టుల తలలపై రూ. 1.72 కోట్ల రివార్డు ఉందని తెలిపారు.

### ఇందిరమ్మ

## ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



తెలంగాణ వాణి)

జిల్లాలో ఇదివరకే మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధి కారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం గృహ నిర్మాణ సంస్థ అధికారులతో, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొదటి దఫా మంజూరైన 2027 ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని అన్నారు. ఈ వారాంతంలోగా అన్ని ఇండ్లకు మార్కింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. 15 రోజుల్లోగా మంజూరైన అన్ని ఇండ్లు బేస్మెంట్ లెవెల్ కు చేరాలని అన్నారు. హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ, మునిసిపల్ అధికారులు సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. లబ్ధిదారులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని మండల కేంద్రాల్లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పనులను ఈనెల 25 లోగా పూర్తి చేయాలన్నారు. మొదటి విడత చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, డిఆర్డిఓ వేణు మాధవ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

# కుంటు బడిన కుటుంబం

ఉమ్మడి కుటుంభం
విచ్ఛిన్నమై వ్యక్తి స్వేచ్ఛ
స్వతంత్రత రాజ్యమేలి
ఒంటరి కుటుంబాల
ఉధృతి పెరిగి ఒంటరి
తనం వారసత్వమయ్యే
మనోశాంతి మందగించి
ఆందోళన అవరించే
అహంకారం అలంకరణయై
అనుబంధాలు బీటలు వారె
అనురాగాలు ఆవిరయ్యే
మమత మమకారాలు
మనీ భంధాలాయే
తాత నానమ్మల అమ్మమల
మామయ్య అత్తమ్మల
బాబాయి పెద్దమ్మ
చిన్నమ్మల ఆర్ద్రత
ఆప్యాయత అనురాగాలు
పిల్లలకు అందని ద్రాక్షలాయే
క్రూరత్వం పిల్లలకు ఆస్థి ఆయే
బావ బావమరిది వదిన
మరదలు మరిది అక్క
చెల్లి అన్న తమ్ముడు అన్న
పిలుపులు మాయమై
హలో హాయ్ భాయ్ భై భై
అన్న పలుకులే పల్లవైనాయి
స్టేటస్ పేరున మాటలు
మరిచి హోదా ముసుగులో
భందుత్వాలను భంధీ చేసి
నా వారెవరు? పరాయి
వారెవరు? తెలియని భౌతిక
జీవితాన్ని గడ్పుతున్నాం
స్వార్ధం సంకుచితత్వం
అహం ఓర్వలేనితనం
పగలు ప్రతీకారం ద్వేషాన్ని
మన పిల్లలకు వారసత్వంగా
అందిస్తూ బంధాలు
అనుబంధాలకు దూరంగా
కుట్రలకు మోసాలకు దగ్గరగా
పోషణ పెంపకం సామాజిక
రుగ్మతయ్యేజి
సామాజిక హింస పెరిగి పోయే
వావి వరుసలు తెలువక
ఉక్రోశాలు ఉరకలెత్తే
మానవత్వం అంతరించి
దానవత్వం దాపురించె
థాతృత్వం లోపించి
ధన దాహం పెరిగి పోయె
ప్రేమ త్యాగం కరుణ
సహనం సహకారం
సౌభ్రాతృత్వం జాడేలేదు
బంథాల మధ్య
దూరం పెరిగెను
భంథువులంటె భారం
పెరిగెనుజి
నీ ఇంటికి వస్థే ఏమిస్తావు
మా ఇంటికి వస్తె ఏమి
తేస్తావు అనేది
సమాజరీతయ్యేజి
కుటుంబ విలువలు
కుంటు పడెను
మానవ విలువలు
అంతరించెను
మనీ రోగం అవతరించెను
ఆప్యాయత అనురాగాలు
అంతరించెను
కుటుంబ భావన
కుంటు పడగ
తోడు నీడకు అడ్రస్ లేక
బంధువులు రాభంథులై
వ్యష్టి కుటుంబాలు
అవతరించి
పెద్ధరికానికి గొడ్డలి
పెట్టింది
ఓరుపు సహనం
సంఘీభావం
నశించి మానవులు
ఊసరవెల్లి లా
రంగులు మార్చి
యాంత్రిక జీవన
గమనంలోభంధీయై
భారంతో బతుకుతు
విలాస జీవన
విషకౌగిలిలో చిక్కు కొని
దిక్కు తోచని విగత
జీవియై బతుకు తున్నారు
అనురాగాలు ఆత్మీయత
అంతా మిథ్య ఆయే
బంధాలు అనుబంధాలు
దూరపు కొండలాయే
భారతీయ సంస్కృతి
సాంప్రదాయాలు కుటుంబ
విలువలు పాటిద్దాం
వసుదైక కుటుంభకం
స్థాపనకు ఉద్యమిద్దాం.



**(మే'15 అంతర్జాతీయ కుటుంబ**
**దినోత్సవం' సందర్భంగా)**
**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**లితెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం-**
**సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక**
**కరీంనగర్ 9440245771**

# పెద్దపేటలో పోలీసుల సేవలపై అవగాహన సదస్సు



భీమిని:మే14 (తెలంగాణ వాణి)

భీమిని పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పెద్దపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదర్శ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ నియామకం ద్వార ప్రజలకు ప్రత్యక్ష పోలీస్ సేవల వినియోగానికి సం బంధించి అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్య క్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక యస్.ఐ.ఆఫ్ పోలీస్ విజయ్ మాట్లాడుతూ భీమిని పోలీస్ స్టేషన్ చరిత్రలో తొలిసారి ఇద్దరు మహిళా కానిస్టేబుల్స్ కేటాయించబడినారని అందులో ఒకరైన డబ్ల్యు.పి.సి దీపిక కకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దపేట విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా బాధ్యతలను కేటా యించడం జరిగిందని తెలియ జేస్తూ పెద్దపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అవసర మైన సమాచారాన్ని,ఆ గ్రామ ప్రజలు శాంతియుత జీవనాన్ని గడిపే క్రమంలో ఏవైనా వ్యక్తిగత, సామూహిక,కుటుంబ లేదా ఇతరత్రా సమస్యలను గాని, హింసను గాని ఎదుర్కుంటే వాటి వివరాలను వి.పి.ఓ దీపికకు తెలియ జేయాలని ప్రజలను కోరడం జరిగింది.వారి వివరాలను గోప్యంగా వుంచుతూ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో వారిని అన్ని రకాల హింసలనుండి కాపాడే బాధ్యతను పోలీసుశాఖ తీసుకుం టుందని తెలియ జేశారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్స్ పాల్ మరియు సామాజిక కార్యకర్త డాక్టర్ నీలం సంపత్ మాట్లాడుతూ నేటి సాంకేతిక యుగంలో ప్రజలు గృహహింసతో పాటు,సాంకేతిక హింస ద్వార ఆన్ లైన్ దోపిడీ లకు గురౌతున్నారని,మద్యం,మత్తు పదార్థాలకు బానిసలుగా ఎంతో విలువైన తమ జీవితాలను అర్థాంతరంగా కోల్పోతున్న వైనం ఆందోళన కలిగిస్తోందన్నారు. వీటితో పాటు దుర్వ్యసనంగా మారిన మొబైల్ వినియోగం,ట్రాఫిక్ నియమాలను యధేచ్ఛగా ఉల్లంఘి స్తూ వాహనాలను నడపడటం లాంటి చర్యలు కూడా ప్రజల పట్ల ప్రాణాంతకంగా మారుతున్నాయని చెప్పారు.ఈ నేపథ్యంలో అనేక రకాల నేరాల బారి నుండి పోలీసు లు ప్రజలను కాపాడాలంటే సరైన సమయంలో సదరు నేరాల తాలూకు సమాచారం ప్రజలే పోలీసులకు తెలియజేయాల్సిన బాధ్యతను నిర్వర్తించినప్పుడే పోలీసుశాఖ ప్రజలను కాపాడ గలుగుతుందనీ,అందులో భాగంగానే పీపుల్స్ పోలీసింగ్ ని ఎంకరేజ్ చేయడానికే ఈ విలేజ్ పోలీస్ ఆఫీసర్ నియామకం జరిగిందని,దీనిని విజయవంతం చేయడం ద్వార పెద్దపేట గ్రామాన్ని ఓ నేరరహిత ఆదర్శ గ్రామంగా తీర్చదిద్దడానికి సహకరించాలని ప్రజలను కోరుతూ వి.పో.ఆఫీసర్ దీపికకూ,స్థానిక యస్.ఐ.ఆఫ్ పోలీస్ విజయ్ లకూ అభినంద నలు తెలియజేశారు.దాదాపు వందకు పైగా గ్రామ ప్రజలు హాజరైన ఈ సభలో కానిస్టేబుల్ క్రిష్ణారెడ్డితో పాటు వి.పో.ఆఫీసర్ దీపిక తనకు ఉన్నతాధికారులు అప్పగించిన ఈ బాధ్యతను ప్రజల సహకారంతో దిగ్విజయంగా పూర్తి చేస్తానని ప్రజలకు హామీనిచ్చారు.చివరగా సుదూర ప్రాంతం నుంచి వచ్చి భీమిని పోలీస్ జ్యురిస్ డిక్షన్ ప్రజలకు ఎంతో విలువైన సలహా లను,సూచనలను ఇచ్చిన ముఖ్య అతిథి డాక్టర్ నీలం సంపత్ కు యస్.ఐ.విజయ్ కృతజ్ఞతలను తెలియజేశారు.

## విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటు

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు.**

**ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నేత విక్రమ్ రావుకు అక్షర నివాళి.**

కరీంనగర్ టౌన్:మే 14 (తెలంగాణ వాణి)

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూ జే) జాతీయ అధ్యక్షులు కె.విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని ఫెడరేషన్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విక్రమ్ రావు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లా డుతూ తెలుగు వారైన విక్రమ్ రావు జర్నలిజంలో దాదాపు నలభై ఏళ్లుగా అనేక హోదాల్లో పని చేసి జర్నలిస్టుల హక్కుల కోసం పోరా డుతున్నారని అన్నారు.ఆయన ఎప్పటికప్పుడు జాతీయ స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టుల గొంతుకను బలంగా వినిపించారన్నారు.సామా జిక అంశాలకు సంబంధించిన అనేక సమస్యలను ఆయన బహిర్గతం చేశారన్నారు.ఇంగ్లీష్, హిందీ అన్ని భాషలపై అపారమైన పట్టు కలిగిన కె.విక్రమ్ రావు దేశంలోని ప్రధాన మీడియా సంస్థల్లో పనిచేశారన్నారు.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నాయకుడుగా, అధ్యక్షుడుగా నలభై ఏళ్లు దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమాన్ని విస్తరించి జర్నలిస్టులను జాగృతం చేశారన్నారు.జర్నలిస్టు సమస్యల పై దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడు తున్న విక్రమరావు మరణం జర్నలి స్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. ఆయనకు పలవురు జర్నలిస్టు నేతలు అక్షర నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు,జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్,రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు,జర్నలిస్ట్ నాయ కులు శంకర్ రెడ్డి,గుండి కిరణ్, సురేష్,సుదర్శన్ రెడ్డి,సాయిల్ల దీక్షిత్,అక్కి అనిల్ కుమార్,నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు నేలపై

### ఎన్నడులేని విధంగా బుద్ధ జయంతి మహాసంబురాలు

ఒకప్పుడు సుమారు 12వందల ఏళ్ళపాటు తెలుగు నేల బౌద్ధ మయమైన భూమి.తిరిగి అదే పుణ్య (బుద్ధ) భూమి వైపు ప్రజలు ప్రయాణిస్తున్న దశలో ఉన్నారు. దానికి 2025 మే12 రోజున తెలంగాణ ఏపీ రాష్ట్రాల్లో భారీ ఎత్తున భారీ సంఖ్యలో ప్రజలు బుద్ధ వైశాఖ పూర్ణిమ ఉత్సవాలు జరిపారు.జగిత్యాల జిల్లా మెట్ ప ల్లి సిటీలో బి.ఎం.ఎం జాతీయ నాయకులు వామన్ మేశ్రం,వెన్నెల గద్దర్ గార్ల మాట పాటలతో బౌద్ధ సాంస్కృతిక మేళా జరిగింది. నిజామాబాద్ జిల్లా తిమ్మాపూర్ మోక్షానంద బుద్ధ విహార్లో విశ్వవిఖ్యాత బౌద్ధ త్రిపిటిక సాహిత్య పండితులు బంతే ధమ్మ రఖి?త ఆధ్వర్యంలో గౌతముడి జన్మదిన సంబురాలు జరిగాయి. గుంటూరు జిల్లా మంగళగిరిలో అనేక హేతువాద,సామ్యవాద,బౌద్ధ పండితులు,కవి రచయితలు, మేధావుల చొరవతో అంగరంగ వైభవంగా బుద్ధ పూర్ణిమ రజి తోత్సవం జరిగిగాయి.నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ తీరాన బుద్ధవనంలో ప్రపంచ టూరిస్టులు ఆశ్చర్యపోయే విధంగా తథాగత్ బుద్ధుడి 2569వ జన్మ దినోత్సవం ఉషారుగా నిర్వహించారు.ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో బౌద్ధ ఆరామాల వద్ద స్థానిక బుద్ధ విహార సంఘాలు కల్సి తమ బౌద్ధ వార సత్వాన్ని కళాత్మకంగా శక్యముని జయంతి నిర్వహించారు. హైదరాబాద్లో బి.ఎస్.ఐ ఆధ్వర్యంలో మరియు సికింద్రాబాద్ సిటీలలో బి.ఎల్.ఐ.ఎ ఆధ్వర్యంలో లుంబినీ పార్క్ లో సమష్టి కుటుం బాలతో దిగ్విజయంగా బుద్ధ వైశాఖ పూర్ణిమ జరిపారు.నిర్మల్ జిల్లా ఖానాపూర్లో బుద్ధుడి శిష్యుడు బావరీ బుద్ధిజం వ్యాప్తి చేసిన చారిత్రాత్మక "బాదనకుర్తి"ని పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయాలని స్థానిక సంస్థలు బుద్ధ పూర్ణిమ జల్లోష్ తో నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల వలసజీవులు ముంబై మహానగరంలోని చైత్య భూమి వద్ద ఘనంగా గౌతముడి జయంతికి జైజైలు పలికారు. అయితే రెండు రాష్ట్రాల్లో అనేక బుద్ధ విహార్లో,అశేష అంబేద్కర్ సంఘాల ఇన్సిటేటివ్ తో బుద్ధ జయంతిలు కోకొల్లలుగా జరి గాయి.దీనిని మరింత విశ్వవ్యాప్తం చేసినప్పుడే గౌతముడి నిజమైన నివాళి.అంబేద్కర్ కలలు గన్న "బౌద్ధమయ భారతం" సాకారం కానుంది..

**ఉపాసకులు:మూలనివాసి మాలజీ (ముంబై)**

# బుర్ర రాములు ఆశయాలను కొనసాగిద్దాం

**- వరంగల్ బార్ అసోసియేషన్**

**-మాజీ అధ్యక్షులు తీగల జీవన్**




హన్మకొండ:మే14 (తెలంగాణ వాణి ప్రతినిది)

కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు),ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో డాక్టర్ బుర్ర రాములు 14వ యాది సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి ఘనంగా పూలతో నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తీగల జీవన్ మాట్లా డుతూ బుర్ర రాములు తన జీవితాన్ని మానవ,పౌర హక్కుల కోసం త్యాగం చేశాడని గుర్తు చేశారు.తను బ్రతికున్నంత కాలం ప్రజల జీవితాలు మెరుగుపరచ డానికి ప్రజలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులు పొందేలా పోరా టం చేశారన్నారు.అలాంటి బుర్ర రాములు ఈరోజు మన మధ్య లేకపోవడం పౌరహక్కులకు పెద్ద లోటుగా ఆయన తెలిపారు. టిపిటిఎఫ్ నాయకులు బైరి స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో రాములు పాత్ర చాలా కీలకమైన దని,రాములు బ్రతుకున్నంత కాలం తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ప్రజల కు వివరిస్తూ ప్రజలను చైతన్యపర చాడని గుర్తు చేశారు.ప్రజాస్వామిక తెలంగాణ బుర్ర రాములు ఆశయంగా ఆయన గుర్తుచేస్తూ ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాటం చేయడం ఆయనకు మనం ఇచ్చే నివాళిగా తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అప్పారావు మాట్లా డుతూ బుర్ర రాములు ఆశయా లను ఈ తరం విద్యార్థులు కొన సాగించాలని,విద్యార్థుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశాడు.ఆదివాసుల పైన జరుగుతున్న దాడులను తక్షణం ప్రభుత్వం ఆపి శాంతి చర్చలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరాడు.నేటితరం విద్యార్థులు బుర్ర రాముడు స్ఫూర్తితో ప్రశ్నించే తత్వాన్ని,ప్రజాస్వామిక లక్షణాల ను,మానవీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహా రావు,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్,కేయూ పరిశోధక విద్యార్థి మాదాసి రమేష్, జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ,జిల్లా నాయకులు ముషారఫ్,గణేష్, నాని,శంకర్,శేఖర్,హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ బుర్ర రాములు ఆశయాలను కొనసాగిద్దాం

**వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్**

హన్మకొండ:మే14 (తెలంగాణ వాణి ప్రతినిది)

కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు),ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో డాక్టర్ బుర్ర రాములు 14వ యాది సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి ఘనంగా పూలతో నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తీగల జీవన్ మాట్లా డుతూ బుర్ర రాములు తన జీవితాన్ని మానవ,పౌర హక్కుల కోసం త్యాగం చేశాడని గుర్తు చేశారు.తను బ్రతికున్నంత కాలం ప్రజల జీవితాలు మెరుగుపరచ డానికి ప్రజలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులు పొందేలా పోరా టం చేశారన్నారు.అలాంటి బుర్ర రాములు ఈరోజు మన మధ్య లేకపోవడం పౌరహక్కులకు పెద్ద లోటుగా ఆయన తెలిపారు. టిపిటిఎఫ్ నాయకులు బైరి స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో రాములు పాత్ర చాలా కీలకమైన దని,రాములు బ్రతుకున్నంత కాలం తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ప్రజల కు వివరిస్తూ ప్రజలను చైతన్యపర చాడని గుర్తు చేశారు.ప్రజాస్వామిక తెలంగాణ బుర్ర రాములు ఆశయంగా ఆయన గుర్తుచేస్తూ ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాటం చేయడం ఆయనకు మనం ఇచ్చే నివాళిగా తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అప్పారావు మాట్లా డుతూ బుర్ర రాములు ఆశయా లను ఈ తరం విద్యార్థులు కొన సాగించాలని,విద్యార్థుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశాడు.ఆదివాసుల పైన జరుగుతున్న దాడులను తక్షణం ప్రభుత్వం ఆపి శాంతి చర్చలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరాడు.నేటితరం విద్యార్థులు బుర్ర రాముడు స్ఫూర్తితో ప్రశ్నించే తత్వాన్ని,ప్రజాస్వామిక లక్షణాల ను,మానవీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహా రావు,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్,కేయూ పరిశోధక విద్యార్థి మాదాసి రమేష్, జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ,జిల్లా నాయకులు ముషారఫ్,గణేష్, నాని,శంకర్,శేఖర్,హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వైద్యం ప్రభుత్వ ప్రధాన ఎజెండా

మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ : 14 మే(తెలంగాణ వాణి ప్రతినిధి)



కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంటర్మీడియట్ అధికారిని మాధవి సంబంధిత కళాశాల ప్రిన్సిపల్స్ విద్యార్థినీ విద్యార్థులతో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యా బోధన జరుగుతుందని, కష్టపడి చదువుకుని ఈరోజు ఉన్నత స్థానంలో మంచి ఫలితాలు సాధించి ప్రతిభా పురస్కారాలు అందుకోవడం అభినందనీయమని తెలిపారుప్రభుత్వం విద్యా వైద్యం ప్రధాన అజెండాగా ముందుకు పోతుందని శాసనసభ్యులుగా గెలుపొందిన 14 నెలల్లో క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు పరిశీలించినప్పుడు బాలికలు మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బంది పడే వారిని అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్ల వసతిని కల్పించామని తెలిపారు విద్యా శాఖలో సమూల మార్పులు చోటు చేసుకునే విధంగా రామాయంపేట లో 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసుకున్నామన్నారు విద్య వైద్య రంగాలలో మౌలిక వసతులు కల్పించుకుంటూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు మెదక్ లో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూషన్ సెంటర్స్ తీవ్ర సమస్యగా గుర్తించి ఇంటర్మీడియట్ వ్యాల్యూషన్ సెంటర్ మంజూరు చేయించిన ఘనత మాదేనని తెలిపారు పిల్లలకు స్కాలర్షిప్ ఆగిపోయిందని గుర్తించి మూడు కోట్ల రూపాయల స్కాలర్షిప్ మంజూరు చేయించామని చెప్పారు మెదక్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో ఉన్నత విద్య నాభ్యసించడానికి ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు ఈ ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమం ఇది మీ ఒక్కరికే సన్మానం కాదని మీ కాలేజీల్లో చదువుకున్న ప్రతి ఒక్కరికి సన్మానం లాగా భావించాలని కలెక్టర్ అన్నారు ఎంతోమంది తల్లిదండ్రులు అధిక ఫీజులు వెచ్చించి కార్పొరేట్ కళాశాలలో చేర్పిస్తారని ఈరోజు ప్రైవేట్ కాలేజీలకు దీటుగా మన ప్రభుత్వ కళాశాలలు రూపుదిద్దుకొని ఉత్తమ ఫలితాలు సాధించుకోవడం జరిగిందన్నారు ఇంటర్మీడియట్ తర్వాత కూడా పై చదువుల్లో లెక్చరర్స్ గైడెన్స్ తో ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలన్నారు అనంతరం ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన (200) మంది విద్యార్థినీ విద్యార్థులను 50 కళాశాల ప్రిన్సిపాల్ ను మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సన్మానించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో

## మరో ముందడుగు ఆవుల రాజిరెడ్డి

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ప్రజల నమ్మకానికి నిదర్శనం

### పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి

నర్సాపూర్ : మే 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)



నర్సాపూర్ పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ హత్నూర మండలాలకు చెందిన 51 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం ఆర్ఎఫ్) నుండి మంజూరైన మొత్తం ?23,87,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారుఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వంతో పాటు ఆవుల రాజిరెడ్డి తమ కృతజ్ఞతలు తెలిపారు అవసరంలో ఉన్నవారికి అండగా నిలబడేందుకు చేస్తున్న ఈ విధమైన సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో ప్రజాధారణ పొందుతున్నాయిఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడమే నా ధ్యేయం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం చేరేలా నిబద్ధతతో పనిచేస్తున్నాం కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను తీర్చిన విప్పు అడ్లూరి

జగిత్యాల /బుగ్గారం: మే 14 (తెలంగాణ వాణి విలేకరి )



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లో హనుమాన్ వాడలో నీటి సమస్య ఉంది అని ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు తెలియచేయగానే వెంటనే స్పందించి బోర్ వేయించి నీటి సమస్యను తీర్చిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు బగ్గారం హనుమాన్ వాడవాసులు కృతజ్ఞతలు తెలిపారు. మాకు ఎల్లవేళలా మా వెనువెంట ఉండి మా ఆర్థిక సమస్యలను గుర్తించినటువంటి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ కు కూడా కృతజ్ఞతలు అని ఆ కాలనీ వాసులు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేని శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, మాజి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగ శ్రీనివాస్, నక్క శంకర్, పొనకంటి కైలాసం, సిరికొండ గ్రామ శాఖ అధ్యక్షులు కుంట మహేష్, దూడ తిరుపతి,జక్కుల లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలి...



జహీరాబాద్/టౌన్: మే 14(తెలంగాణ వాణి ప్రతినిధి)

కార్మిక వ్యతిరేక విధానాలను, లేబర్ కోడ్స్ ను నిరసిస్తూ, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న దేశ్ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ కోరారు. బుధవారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మికులకు గుండెకాయ లాంటి కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల ను తీసుకురావడం దారుణమని లేబర్ కోడ్లతో కార్మికులు బానిసలుగా మారే అవకాశం ఉందని ఈ లేబర్ కోడ్లు కేవలం పెట్టబడుదారులకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు కొమ్ము కాయడానికి, పెట్టబదిదారుల లాభాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ల రద్దుకు జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మహేంద్ర%ఒ%మహీంద్రా, మహీంద్రా ట్రాక్టర్ వివిధ పరిశ్రమల సీఐటీయూ యూనియన్ల నాయకులు కనక రెడ్డి, గణేష్ నరేష్, శేఖర్, రాజు, తదితరులున్నారు.

## జిల్లాలో సజావుగా కొనుగోలు

### కలెక్టర్ సత్య ప్రసాద్



జగిత్యాల: మే 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

జిల్లాలో సజావుగా కొనుగోలు సాగుతున్నాయని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారుజగిత్యాల మండలం చల్ గల్ ఏ ఎం సి, జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామం,జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామం,ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని,కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని స్పీడ్ అప్ వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.బుధవారం రోజున జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామం, జగిత్యాల మండలం గ్రామం బాలపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు, ఉండాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు మిల్లులకు,రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామా లీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ .డి ఎస్ ఓ.డి ఎం, తహసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

జగిత్యాల: మే 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

జగిత్యాల జిల్లాలో బుధవారం పలు ప్రైవేట్ గార్డెన్లో జరిగిన వివాహ శుభకార్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన వధూవరుల కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీకి చెందిన పలువురు నాయకులు, అభిమానులతో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

## రసాయనాలు తగ్గించి నేలతల్లి ఆరోగ్యం కాపాడండి

మానకొండూర్ :ఆర్ సి మే 14 (తెలంగాణ వాణి)

రసాయనాలు వాడడం తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని కరీంనగర్ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ డి శ్రావణి పిలుపునిచ్చారు.రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని మానకొండూరు మండలములోని పచ్చునూర్ గ్రామంలో గల రైతువేదిక నందు నిర్వహించారు.వ్యవసాయ పరిశోధన స్థానం ,శాస్త్రవేత్త డాక్టర్ డి.శ్రావణీ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తెలిపారు. వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డాక్టర్ పి.మధుకర్ రావు తక్కువ యూరియా వాడి, సాగు ఖర్చుని తగ్గించాలన్నారు.అవసరం మేరకు రసాయనాలను వినియోగించాలని సూచించారు. నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు., రశీదులను దాచి , కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందాలన్నారు, సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించాలని అన్నారు., పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందాలని అన్నారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని అనే అంశాలపై అవగాహన కల్పించారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. జిల్లా ఉద్యానవన అధికారి ఆర్.శ్రీనివాస్ రావు మట్లాడుతు కురగయాల ని సాగు చేస్తూ అదిక లాభాలు పొందాలని సూచించారు.. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి జీ .భాగ్యలక్ష్మి మాట్లాడుతు పంటమార్పిడి చేస్తూ అదిక దిగుబడి సాధించాలని , సాగు నీరు నీ పోదుపు చేసుకోవలని తేలిపారు. జిల్లా సహకార సంఘ అధికారి రామాంజనుజ చార్యులు సహకార సంఘ స్కీం ల గురించి తెలియజేశారు .మండల పశు వైద్యాధికారి పశువులకు నాణ్యమైన గడ్డి ఇవ్వాలని కోరారు . అలాగే సహాయ సంచాలకులు ఎన్.శ్రీధర్ , వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస్ ,పీ.డీ మెప్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఎస్సై శ్రీనివాస్

చిగురుమామిడి మే 14 ( తెలంగాణ వాణి విలేఖరి )

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,రామంచ గ్రామంలో ట్రాక్టర్ యజమాన్యం డ్రైవర్లతో ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు..ఎస్సై మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలించ కూడదనీ, ఓటిపి లేకుండా ఇసుక తరలిస్తే ట్రాక్టర్ యజమానికి, డ్రైవర్ కు, కేసులు అవుతాయని వారు తెలిపారు. ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు అంతులేకుండా స్పీడ్ నడుపుతూ, అందులో ఫోన్ మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేస్తున్నారని తెలిసింది, అలాంటి వారి మీద చర్యలు తీసుకొనడునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనరీ ఎస్సై జగదీష్ ,ట్రాక్టర్ యజమానులు ,డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు..

## పునాదికే పరిమితమైన సర్కార్ బడి

చిగురుమామిడి మే 14 ( తెలంగాణ వాణి విలేఖరి )

కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ,రేకొండ గ్రామంలో అప్పటి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పుడు మన ఊరు మనబడి కార్యక్రమంలో రేకొండ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనంకు, భూమి పూజ చేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు ,ఐదు సంవత్సరాలు గడుస్తున్న సలాకల పిల్లర్ల తోనే దర్శనమిస్తున్న, ప్రభుత్వ పాఠశాల, ఒకవైపు రేవంత్ రెడ్డి సర్కారు ప్రభుత్వ పాఠశాలలో ,చదివే విద్యార్థులకు ఎలాంటి లోటు రాకూడదని ,కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న, ఐదు సంవత్సరాల నుండి తుప్పు పట్టిన సలాకలతో దర్శనమిస్తున్న పాఠశాల భవనం, రేకొండ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో 30 మంది పైచిలుకు ఉన్న విద్యార్థుల కు , గత ఐదు సంవత్సరాల క్రితం,నూతన భవనం నిర్మిస్తామని, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనమును, కూల్చివేసి, నూతన భవనం నిర్మిస్తామని, ఇప్పటికీ ఆరు సంవత్సరాలు గడుస్తున్న పూర్తి కాని పాఠశాల భవనం, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,తక్షణమే స్పందించి ,పాఠశాల భవనాన్ని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు, రాష్ట్రమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## అంగన్?వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలి

మెదక్. : 14 మే(తెలంగాణ వాణి ప్రతినిధి)

జిల్లా వ్యాప్తంగా అంగన్?వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను అర్హులైన చిన్నారులు గర్భిణులు బాలింతలు విద్యార్థులు తప్పకుండా వినియోగించుకోవాలని ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత టీచర్లపై ఎంతైనా ఉందని జిల్లా సంక్షేమాధికారిణి (డీడబ్ల్యూవో) హైమావతి అన్నారు ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రమైన మెదక్? పట్టణంలోని బోయిగల్లీ పిట్లంబేస్? అంగన్?వాడీ కేంద్రాలను సూపర్?వైజర్? జయంతితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అంగన్?వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలను పిల్లలు గర్భిణులు బాలింతలు విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు దీంతో పాటు సామ్? మామ్? ఉన్న పిల్లల బరువులను ప్రత్యేకంగా దగ్గర ఉండి పరిశీలించారు ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులు మధ్యలో బడి మానేయకుండా డ్రాపవుట్స్? లేకుండా పాఠశాలలు కళాశాలలల్లో జాయిన్? కావాలని ఈ విషయంలో అంగన్?వాడీ టీచర్లు తమవంతు బాధ్యతగా విద్యార్థులు తప్పకుండా చదువుకునేలా చూడాలని డీడబ్ల్యూవో హైమావతి సూచించారు అలాగే అక్కడే ఉన్న పిల్లల తల్లిదండ్రులను పిలిచి చదువు ప్రాధాన్యత గురించి కౌన్సిలింగ్? నిర్వహించారు ప్రస్తుతం పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తప్పకుండా ప్రభుత్వ కళాశాలల్లో చదుకోవాలని చదువుతుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు అంగన్?వాడీ కేంద్రాల్లో తప్పకుండా చిన్నారులు గర్భిణులు బాలింతలకు ప్రభుత్వం ద్వారా అందించే పౌష్టికాహారం తప్పకుండా అందించాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని జిల్లా సంక్షేమాధికారిణి (డీడబ్ల్యూవో) హైమావతి హెచ్చరించారు ప్రభుత్వం ద్వారా అందించే ప్రతి పథకాన్ని అర్హులకు చేరేలా చూడాలని అదే సమయంలో అంగన్?వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా చూసుకోవాల్సిందిగా తెలిపారు అనంతరం అంగన్?వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవల గురించి అక్కడ ఉన్న గర్భిణులు, బాలింతలను డీడబ్ల్యూవో హైమావతి అడిగి తెలుసుకొని అందుతున్న సేవల గురించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అంగన్?వాడీ సూపర్?వైజర్? జయంతితో పాటు టీచర్లు తేజమణి స్మరణ తదితరులు ఉన్నారు.

## ఓ.బి.సి జనరల్ సెక్రటరీ గా నంబి రమేష్ కుమార్

బాలానగర్:మే14 (తెలంగాణంగా వాణి ప్రతినిది)

పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ తిరుపతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా నంబి రమేష్ కుమార్ యాదవ్ ను జిల్లా ఓబీసీ జనరల్ సెక్రటరీ గా నియామక పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చెయ్యాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాలమూరు ముడ చైర్మెన్ లక్ష్మణ్ యాదవ్ మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ,ఏ.ఎమ్ సి డైరెక్టర్ భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నల్లవోతుల యాదయ్య పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆసక్తి ఆలోచనలకు జీవన ప్రగతిని తల్లితండ్రులు ప్రోత్సహించాలి

### ఎంపీ మాధవనేని రఘునందన్ రావు




మెదక్. : 14 మే(తెలంగాణ వాణి ప్రతినిధి) విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో స్ఫూర్తి నింపేందుకే ప్రతిభా పురస్కారాలు కలెక్టర్ ఉపాధ్యాయుల నాణ్యమైన గుణాత్మక విద్య విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మెదక్ నియోజకవర్గ ఎం.పీ మాధవనేని రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి అకడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు (%ూాజ%) - 2025లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రతిభా పురస్కారాల సన్మాన సభ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్-ఎస్సీ (%ూాజ%) - 2025 పది ఫలితాల్లో రాష్ట్రంలోనే మెదక్ జిల్లా 12 స్థానంలో నిలవటం ఎంతో గర్వకారణమన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు జిల్లాలోని (82) పాఠశాలలు వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అగ్రభాగాన నిలబెట్టారని వివరించారు 550 మార్కులు పైన ఫలితాలు సాధించిన (196) విద్యార్థులు ఉన్నారని తెలిపారువిద్యాశాఖ పక్షాన 570 పైన మార్కులు సాధించిన (17) మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారని తెలిపారు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు హాస్టల్ వార్డెన్లు మండలాల నోడల్ అధికారులు విద్యార్థినీ విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించి వారు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేసి కీలక పాత్ర పోషించారని తెలిపారు ఉన్నత విద్యలో విద్యార్థినీ విద్యార్థులు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు అదే విధంగా తల్లిదండ్రులు విద్యార్థినులను ఉన్నత చదువులు చదివించాలని కోరారుఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులను జిల్లా యంత్రాంగం తరపున ఎంతగానో అభినందించారు జిల్లా విద్యాశాఖను విద్యార్థినీ విద్యార్థుల ఆలోచనలకు అభిరుచులకు అనుగుణంగా ఎంచుకున్న రంగాన్ని ప్రోత్సహిస్తూ వారి జీవన ప్రగతిపై ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలన్నారు చదువు అనేది విజ్ఞతను విజ్ఞానాన్ని ఇస్తుందని పిల్లలను ఎస్ఎస్సిలో సరిగా మార్కులు రాలేదని అవమాన పరిచే విధంగా తల్లిదండ్రులు మాట్లాడకూడదని పిల్లల మానసిక సంఘర్షణకు లోను కాకుండా చూసుకోవాలన్నారు పదవ తరగతి పాసైన విద్యార్థినీ విద్యార్థులను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చొరవ క్షేత్రస్థాయిలో సత్ఫలితాలనుస్తాయని చెప్పారు వచ్చే విద్యా సంవత్సరంలో నూరు శాతం ఫలితాలు లక్ష్యంగా మెతుకు సీమ జిల్లా కీర్తిని విద్యారంగంలో చాటి చెప్పాలని ఈ సందర్భంగా ఎంపీ అభివర్ణించారు పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన (196 ) మంది విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో అలాగే (82 ) మంది పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్ ప్రత్యేక అధికారులను ప్రశంసాపత్రాలు అందించారు ఈ సమావేశంలో అన్ని మండలాల ఎంఈఓలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు హాస్టల్ వార్డెన్లు సంబంధిత సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల కూచిపూడి నాట్యం పలువురుని అలరింపజేశాయి



చిగురుమామిడి మే 14 ( తెలంగాణ వాణి విలేఖరి )

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి,కలియుగ ప్రత్యక్ష దైవం,భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ,బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో బుధవారం రోజున సాయంత్రం 8 గంటలకు పద్మనయన కూచిపూడి కళాక్షేత్రం హుస్నాబాద్ వారిచే శ్రీ కూచిపూడి కిరణ్ కుమార్, ఆచార్య బృందం చిన్నారుల నృత్య ప్రదర్శన కార్యక్రమం ,ఆలయ ధర్మకర్తల, అధికారులతో ఏర్పాటు చేశారు, కూచిపూడి నాట్యం సుందరగిరి గ్రామస్తులను ఆకట్టుకున్నాయి,. చిన్నారుల కూచిపూడి నాట్యం భక్తుల కన్నులకు ఇంపుగా ఉన్నాయిని వారు తెలియజేశారు, అతిపిన్న వయసులోనే కూచిపూడి నాట్యం చేయడం సంతోషకరంగా ఉన్నదని ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు. కూచిపూడి నాట్యంలో పాల్గొన్న శ్రీ వెంకటేశ్వర ఆలయ కార్య నిర్వహణ అధికారి బూట్ల కవిత టీవీ5 రిపోర్టర్ బూట్లశ్రీనివాస్, దంపతుల కూతురు కూచిపూడి నాట్యం లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ శంకరయ్య, సహకార సంఘం చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, , ఆలయ ఏవో రాజకుమార్,మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్, గందే సంపత్, చందబోయిన రాజు, జీల సంపత్, ఎనగందుల లక్ష్మణ్, ఓరుగంటి భారతీదేవి, శ్రీ వెంకటేశ్వర ఆలయ రికార్డ్ అసిస్టెంట్ బూట్ల కవిత, గ్రామస్తులు, యువకులు ,మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## పక్కా సమాచారం పకడ్బంది వ్యూహంతో భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత



ధర్మారం :మే 14 (తెలంగాణ వాణి విలేకరి)

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని ఎర్రగుంటపల్లి వద్ద మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట నుండి హనుమకొండ జిల్లా పరకాలకు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న ఎన్ ఫోర్స్ మెంట్ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, ఎస్సై జంగయ్య తెలిపారు. బుధవారం ఉదయం మోతే శేఖర్,వారణాసి ఉమామహేశ్వర్, వారణాసి సంపత్ లు ఏపీ1531 సి 0324 గల లారీలో 211.50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంస్వాదీనం చేసుకున్నారు. సుమారు 824,850రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. అధికారులకు పక్కా సమాచారంతో పకడ్బందీ వ్యూహంతో పట్టుకున్నారు, పట్టుకున్న బియ్యాన్ని పెద్దపల్లి సివిల్ సప్లై గోదాముకు తరలిస్తూ లారీని సీజ్ చేసి ఎస్ఐ శీలం లక్ష్మణ్ కు ఫిర్యాదు చేసినట్లు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు తెలిపారు, ఉదయం మంచిర్యాల జిల్లానుండి బయలుదేరిన లారీ లక్షెట్టిపేటలో ఒక వ్యక్తికి అప్పగించగా అతను హన్మకొండకు తరలించే క్రమంలో పట్టుకున్నారు. పట్టుకున్న లారీని డ్రైవర్ ఆముదారపు సతీష్ ను పోలీసులకు అప్పగించి అక్రమ రవాణాకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు సివిల్ సప్లై అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీటీలు సి ఎస్ రవీందర్ రెడ్డి, ఎఫ్ఐ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా వైద్యం ప్రభుత్వ ప్రధాన ఎజెండా

### మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ : 14 మే (తెలంగాణ వాణి ప్రతినిధి)

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంటర్మీడియట్ అధికారిని మాధవి సంబంధిత కళాశాల ప్రిన్సిపల్స్ విద్యార్థినీ విద్యార్థులతో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యా బోధన జరుగుతుందని, కష్టపడి చదువుకుని ఈరోజు ఉన్నత స్థానంలో మంచి ఫలితాలు సాధించి ప్రతిభా పురస్కారాలు అందుకోవడం అభినందనీయమని తెలిపారు ప్రభుత్వం విద్యా వైద్యం ప్రధాన అజెండాగా ముందుకు పోతుందని శాసనసభ్యులుగా గెలుపొందిన 14 నెలల్లో క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు పరిశీలించినప్పుడు బాలికలు మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బంది పడే వారిని అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు వసతిని కల్పించామని తెలిపారు విద్యా శాఖలో సమూల మార్పులు చోటు చేసుకునే విధంగా రామాయంపేట లో 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసుకున్నామన్నారు విద్య వైద్య రంగాలలో మౌలిక వసతులు కల్పించుకుంటూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు మెదక్ లో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూషన్ సెంటర్స్ తీవ్ర సమస్యగా గుర్తించి ఇంటర్మీడియట్ వ్యాల్యూషన్ సెంటర్ మంజూరు చేయించిన ఘనత మాదేనని తెలిపారు పిల్లలకు స్కాలర్షిప్ ఆగిపోయిందని గుర్తించి మూడు కోట్ల రూపాయల స్కాలర్షిప్ మంజూరు చేయించామని చెప్పారు మెదక్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో ఉన్నత విద్య నాభ్యసించడానికి ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు ఈ ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమం ఇది మీ ఒక్కరికే సన్మానం కాదని మీ కాలేజీల్లో చదువుకున్న ప్రతి ఒక్కరికి సన్మానం లాగా భావించాలని కలెక్టర్ అన్నారు ఎంతోమంది తల్లిదండ్రులు అధిక ఫీజులు వెచ్చించి కార్పొరేట్ కళాశాలలో చేర్పిస్తారని ఈరోజు ప్రైవేట్ కాలేజీలకు దీటుగా మన ప్రభుత్వ కళాశాలలు రూపుదిద్దుకొని ఉత్తమ ఫలితాలు సాధించుకోవడం జరిగిందన్నారు ఇంటర్మీడియట్ తర్వాత కూడా పై చదువుల్లో లెక్చరర్స్ గైడెన్స్ తో ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలన్నారు అనంతరం ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన (200) మంది విద్యార్థినీ విద్యార్థులను 50 కళాశాల ప్రిన్సిపాల్ ను మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సన్మానించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ

టేక్మాల్ / మే 14 ( తెలంగాణ వాణి ప్రతినిధి )



మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మాట్ పల్లి గ్రామంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేక అర్చనలతో స్వామివార్ల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బసవరాజ్. గ్రామ పార్టీ అధ్యక్షులు శంకరప్ప.యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ రెడ్డి. మండల నాయకులు మాన్ కిషన్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుసంగమేశ్వర్ గౌడ్. విటల్ గౌడ్, భరత్ భూషణ్, భవాని అంజయ్య, కంకర భూషణం, మండల కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎన్నికల కమిటీలు

చౌటుప్పల్, మే 14 (తెలంగాణ వారి విలేకరి)

చౌటప్పల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల శాఖల, మున్సిపాలిటీ, గ్రామ శాఖల కమిటీల వివరాలు సమావేశం సభాధ్యక్షులు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాపోలు నరసింహా హాజరై మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల నిర్వహణలో భాగంగా చౌటప్పల మండల తెలుగుదేశం పార్టీ కేంద్రంలో కమిటీల వివరాలు మాకు తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఉద్భవించినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక మహా వృక్షం లాంటిది అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను తయారు చేసే పార్టీగా గుర్తింపు పొందినది తెలుగుదేశం పార్టీలో ఉన్నటువంటి ప్రతి కార్యకర్తకు గౌరవభావం మిగతా పార్టీలు వాళ్లు ఇస్తుంటారు తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ తెలంగాణలో 21 సంవత్సరాలు అవుతుంది పార్టీ ప్రభుత్వంలో లేకుండా అయినా తెలుగుదేశం పార్టీ కి కార్యకర్తలు బలంగా ఉన్నారు . కష్టపడి పనిచేస్తే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో భువనగిరి ఎన్నికల ఇంచార్జ్ గుమ్మడి అంజిరెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల పరిశీలికలు ఆకుల శంకరయ్య, మున్సిపల్ అధ్యక్షుడు జంగయ్య గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్, ఎడ్ల రామ్ రెడ్డి, కార్య నిర్వాహ కార్యదర్శి తడక కోటేష్, మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు బోసి నరసింహ గోశిక పాండు తూర్పునూరు శ్రీనివాస్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిరివేరు రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవింద చారి, మండల రైతు విభాగ అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. సిపిఎం



హనుమకొండ మే 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

హనుమకొండ 4వ డివిజన్ పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని జ్యోతిబస్ నగర్ ఫేస్-1 మరియు ఫేస్-2 అలాగే రెండవ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలో గత 20 సంవత్సరాలకు పైగా నివాసముంటున్న పేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇండ్లు మంజూరు చేసి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల. చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం హనుమకొండ నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఇన్చార్జి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ ప్రభుత్వం పేదోళ్లకు సొంతింటి కల నెరవేర్చే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం ఈ కాలనీవాసుల అందరికీ అందని ద్రాక్ష లాగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో ఇల్లు లేని పేదలు ఇండ్ల కిరాయి కట్టలేక గత 20 సంవత్సరాల క్రితం జ్యోతిబస్ నగర్ ఫేస్ 1మరియు ఫేస్ 2 భగత్ సింగ్ నగర్ లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటూ కరెంటు మీటర్లు,రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఇంటి ఓల్డర్ నెంబరు, నల్ల కనెక్షన్ ఉండి టాక్సీలు చెల్లిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం లో 58 జీవో ప్రకారం ఇంటి పట్టా కోసం అప్లికేషన్ పెట్టిన నేటికీ పట్టా రాలేదని దీంతో వీరికి ఇందిరమ్మ పథకం క్రింద సొంత ఇంటి స్థలం ఉన్న, పట్టా లేకపోవడంతో వీరికి మంజూరు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వారికి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హన్మకొండ నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్ మాట్లాడుతూ పేదలకు తక్షణమే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని అలాగే కుమార్ పల్లి శివారులోని ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం ఆపాలని డిమాండ్ చేశారు.

## అందాల పోటీలకు వ్యతిరేకంగా నిరసన

### ప్రజా సంఘాల నాయకులు అరెస్టు.!

### పౌర హక్కుల ఉమ్మడి జిల్లా కార్యదర్శి రమేష్ చందర్.!

హనుమకొండ మే 14 (తెలంగాణ వాణి టౌన్)

హైదరాబాదులో అందాల పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా అందాల పోటీలో పాల్గొనే మహిళలందరూ వరంగల్ కోట వేయి స్తంభాల గుడి దేవాలయ సందర్భంగా వచ్చిన మహిళలను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల నాయకులు వేయి స్తంభాల గుడి దగ్గర నిరసన తెలిపిన మహిళా సంఘ నాయకులను విద్యార్థి సంఘ నాయకులను పౌరహక్కుల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి హన్మకొండ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు ప్రజాస్వామ్య మును కాలరాచి వేస్తున్నారు కనీస నిరసన తెలపడానికి కూడా అవకాశం ఇవ్వడం లేదన్నారు గత ప్రభుత్వంలోనే ప్రజల కనీస స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వంను కాలరాచి వేసినందుకే బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని బొందపెట్టిన విషయం తెలిసింది. 16 నెలల కాంగ్రెస్ పాలనలో అనేక రకాల నిర్బంధాలను స్వేచ్ఛను హక్కులను కాలరాచివేస్తున్నది ప్రజా పాలన అనేది పేరుకు మాత్రమే. ప్రజా ఉద్యమాలను అణిచివేసిన ఏ ప్రభుత్వాలు కూడా మన గలగలేదనే విషయాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించా లి. రాబోయే రోజుల్లో నైనా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాల పైన అణిచివేతను ఆపుకోకపోతే తగిన గుణపాఠం చెప్పాల్సి ఉంటుంద న్నారు. అందాల పోటీలను వ్యతిరేకిస్తూ వేయి స్తంభాల గుడి దగ్గర అరెస్టు చేసిన భారత మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మండల సదాలక్ష్మి, నేదునూరి జ్యోతి, చైతన్య మహిళా సమాఖ్య నాయకురాలు కళ ,అనిత, రమ,పౌర హక్కుల జిల్లా నాయకులు బోళ్ల జయంత్, మంచాల ,డెమొక్రటిక్ స్టూడెంట్ నాయకుడు శివను వెంటనే విడుదల చేయాలని వరంగల్ ఉమ్మడి జిల్లా పౌర హక్కుల అధ్యక్షుడు రమేష్ చందర్ డిమాండ్ చేశారు.??

## అక్రమ ఇసుక తోలకాల వ్యక్తులపై కేసు నమోదు

### సబ్ ఇన్స్పెక్టర్ బాధావత్ రవి

జూలూరుపాడు: మే 14 (తెలంగాణ వాణి ప్రతినిధి ): మండల కేంద్రంలోని బేతాలపాడు పంచాయతీకి చెందిన ఆంగోతు సక్రు, కోరం నానయ్య, బల్లెం రంగయ్య అను ట్రాక్టర్ యాజమానులు తమ డ్రైవర్ లైన బానోతు బిక్కు, బానోతు నిఖిల్, సోడే వెంకన్న లతో కలిసి బేతాళ పాడు గ్రామ శివారులో ఉన్న పెద్ద వాగులో నుండి కూలీల ద్వారా అక్రమ ఇసుకను ట్రాక్టర్లలలో నింపుతుండగా, ఎస్సై తన బృందంతో కలిసి మెరుపు దాడి చేసి ,రెండు ఇసుకతో లోడ్ చేసినటువంటి ట్రాక్టర్ను మరియు ఇసుక లోడ్ చేయడానికి రెడీగా ఉన్న మరో ట్రాక్టర్ను అందరి సమక్షంలో స్వాధీనపరుచుకొని, వాహన యజమానులు మరియు డ్రైవర్ల పై సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాధావత్ రవి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## డ్రగ్స్ , బెట్టింగ్స్, పేకాట కు అలవాటు పడ్డ విక్రం నగర్ గ్రామ యువత.

### పట్టించుకోని అధికార యంత్రాంగం.



కొణిజర్ల : మే 14 ( తెలంగాణ వాణి ప్రతినిధి వీరు నాయక్ ): కొనిజర్ల మండల పరిధిలో గుబ్బగుర్తి రెవెన్యూ, గద్దలగూడెం గ్రామపంచాయతీ, విక్రమ్ నగర్ గ్రామానికి చెందిన మైనర్ యువత గత నాలుగు, ఐదు నెలల నుంచి విపరీతంగా ,ఇష్టానుసారంగా, ఒకవైపు డ్రగ్స్ మరోవైపు బెట్టింగ్స్, పేకాట రాత్రింబగళ్లు తేడా లేకుండా వేలకు వేల రూపాయలు పెట్టీ ఆడుతున్నారు. ఎక్కువ శాతం డ్రగ్స్ కు అలవాటు పడి రాత్రిపూట తెలియని ఇంట్లో చొరబడి భయాందోళనకు గురి చేస్తున్నారు, గ్రామస్థుల వివరాల ప్రకారం కొందరు వ్యక్తులు వేరే గ్రామం నుంచి వచ్చి విక్రమ్ నగర్ గ్రామంలో డ్రగ్స్ తెచ్చి, అమ్ముతున్నట్టు, అది యువతకిచ్చి సొమ్మును చేసుకున్నట్టు గ్రామస్తులు తెలుపుతున్నారు. అలాగే బెట్టింగ్స్, పేకాట కూడా వేళలో పెట్టి ఆడుతున్నట్లు తెలిపారు. ఎన్నడూ లేనిది పై చదువు నిమిత్తం బయటికి వెళ్లి, వేసవి సెలవుల్లో వచ్చిన యువతను కూడా డ్రగ్స్, బెట్టింగ్స్ పేకాట వైపు మళ్ళిస్తున్నారని ఆ గ్రామ ప్రజలు మీడియా మిత్రులకు తెలిపారు. అధికారులకు తెలపగా అది కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసిన గ్రామమని నిర్లక్ష్యం చేస్తున్నట్టు ఎలాంటి సమాచారం ఇచ్చిన కూడా అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని మీడియా మిత్రులకు వాళ్ళ ఆవేదనను వ్యక్తం చేశారు. వెంటనే యువతను సరైన మార్గంలో నడిపించాలని, అలాగే బెట్టింగ్స్ పేకాట పాపారాయుల మీద కూడా సరైన గుణపాఠం చేయాలని, గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## వెంకటేశ్వర దేవాలయ ముఖద్వార తోరణాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే

నర్సంపేట (తెలంగాణ వాణి)

ఖానాపూరం మండలం బుధరావుపేట గ్రామంలో భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ ముఖద్వారా తోరణం (ఆర్చ్) ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించి, అనంతరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం బుధరావుపేటలో నూతనంగా నిర్మించిన రజక కులస్తుల కుల దైవం మాడెళేశ్వర ఆలయాన్ని దొంతి మాధవ రెడ్డి దర్శించుకొని పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు దేవాలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి: సిఐటియు

నల్గొండ టౌన్ /మే 14, (తెలంగాణ వాణి ప్రతినిధి)

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న దేశవ్యాప్త సార్వత్రిక జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. బుధవారం నల్గొండ పట్టణంలోని షాపింగ్ మాల్స్ షోరూమ్స్ పెట్రోల్ బంకులకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక విధానాలను కార్పొరేట్ అనుకూల చర్యలను దూకుడుగా ముందుకు తీసుకుపోతుందని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను ఏర్పాటు చేసి కార్మికులను కట్టుబాసులు చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. సంక్షేమ పథకాలను కోత పెట్టి సామాన్యులపై భారాలను మోపుతూ కార్పొరేటు గుత్త సంస్థలను వేల కోట్ల రూపాయలు అందజేస్తుందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజానీకానికి దారిద్రం వైపు తీసుకు వెళుతుందని ఆయన అన్నారు. ఉపాధి నిరుద్యోగ అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక విధానాల వలన అవి మరింత తీవ్రతరం అవుతున్నాయని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను కాపాడుకోవడం కోసం కేంద్ర కార్మిక సంఘాల స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు అన్నీ కలిసి ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప ఆలయానికి చేరుకున్న ప్రపంచ సుందరిమణులు

### అపూర్వ ఘన స్వాగతం

తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( మే 14)

: ములుగు జిల్లా రామ పాలయానికి ప్రపంచ సుందరిమణులు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరి మహిళలకు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరిమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.

## సాంప్రదాయంగా చీరలు కట్టి.. నుదుటన తిలకం దిద్ది

### వివిధ దేశాల సుందరీమణుల రాకతో ప్రత్యేక సందడి



తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( మే 14 ) : ఆనాటి కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం, వరంగల్ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోటను సందర్శించేందుకు హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు బుధవారం సాయంత్రం హనుమకొండ కు చేరుకున్నారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక బస్సు లో విశ్వ సుందరి పోటీల్లో పాల్గొంటున్న సుందరీ మణులు హనుమకొండ లోని టూరిజం హోటల్ హరిత కాకతీయ కు సాయంత్రం 4:35 గంటలకు చేరుకోగా పూలమాలలు వేసి వారిపై పూలు చల్లి హోటల్ వద్ద ఘన స్వాగతం పలికారు. సుందరీమణులు జిల్లాకు వచ్చిన సందర్భంగా వరంగల్ హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులు పుష్ప గుచ్ఛాలను అందజేశారు. హనుమకొండకు చేరుకున్న అర్జెంటీనా, బ్రెజిల్, బొలివియా, కెనడా, చిలీ, కొలంబియా, ఈక్వెడార్, ఎల్ సాల్వేడార్, గ్వాటేమాల, హైతీ, హొండూరస్, మెక్సికో, నికరాగ్వా, పరాగ్వే, పనామా, పెరూ, అమెరికా, సూరి నామ్, వెనుజుల, బెలిజ్ దేశాలకు చెందిన సుందరీమణులకు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు, సంప్రదాయ డోలు వాయిద్యాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు సుందరీమణులు నృత్యాలు చేశారు. హరిత కాకతీయ నుండి భారతీయ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వేయి స్తంభాల దేవాలయానికి బయలుదేరారు. హనుమకొండ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద వివిధ దేశాల సుందరీమణులకు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికిన మహిళలు. ఆలయ ప్రవేశ మార్గం వద్ద సుందరీమణులకు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్, రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీ డబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ చీర కట్టులో ఆలయ సందర్శనకు వచ్చిన వివిధ దేశాల సుందరీమణులు. ఆలయ ఆవరణలో ఉన్న కోనేరు ను పరిశీలించారు. వేయి స్తంభాల దేవాలయం ప్రాశస్త్యాన్ని వివరించే శిలా శాసనాన్ని పరిశీలించిన సుందరీమణులు. శిలా శాసనంలో ఉన్న ఆలయ చరిత్ర ని వివరించిన గైడ్. అనంతరం సాంప్రదాయ ప్రకారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తాంబాలంలో చెంబులో ఉన్న నీళ్లతో వివిధ దేశాల సుందరీమణులు కాళ్లను కడుక్కున్నారు. ఆలయం ఆవరణలో ఉన్న నంది విగ్రహం వద్ద ఫోటో షూట్ లో సుందరీమణులు పాల్గొన్నారు. అనంతరం కల్యాణ మంటపాన్ని దర్శించారు. అనంతరం ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన సుందరీమణులు. లేజర్ కాంతులతో దేదీప్యమానంగా వెలుగులతో ఉన్న ఆలయ పరిసరాలను సుందరీమణులు ఆసక్తిగా తిలకించారు. ఆలయం వద్ద ఫోటోలు దిగారు. ప్రదక్షిణ తరువాత ఆలయంలో రుద్రేశ్వర స్వామి కి అభిషేకం చేసి పూజలు చేసిన సుందరీమణులు. దర్శనం అనంతరం వేద పండితులు సుందరీమణులకు ఆశీర్వచనాలు అందజేశారు. వేద పండితులు అందించిన తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. వేయి స్తంభాల దేవాలయం సందర్శన అనంతరం వరంగల్ కోటకు సుందరీమణులు బయలుదేరారు.

### శాంతి చర్చల ద్వారా ప్రజా సమస్యలను

## పరిష్కరించడానికి మా పార్టీ ఎల్లప్పుడూ సిద్ధమే:!

### భారత కమ్యూనిస్టు పార్టీ

### మావోయిస్టు అధికార ప్రతినిధి అభయ్.!

మోదీ ప్రభుత్వం ఇందుకు సుముఖమా, కాదా, స్పష్టం చేయాలి!

ఆపరేషన్ కగార్ ను ఆపేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి శాంతి చర్చలు జరపాల్సిందిగాప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముందుకు రండి!భారతదేశవాసులకు, ప్రజాస్వామికవాదులకు, శాంతికాములకు, అంతర్జాతీయ విప్లవ, ప్రజాస్వామిక శక్తులకు మా పార్టీ విజ్ఞప్తి!మా పార్టీ కేంద్రకమిటీ తరపున నేను ప్రజా సమస్యల పరిష్కారానికి సమయావధితో కూడిన కాల్పుల విరమణ ప్రకటించి, శాంతి చర్చలు జరపాల్సిందిగా ఏప్రిల్ 25న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ 2వ ప్రకటన విడుదల చేసాను. దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెంటనే అనుకూలంగా ప్రతిస్పందించడం ఆహ్వానించదగిన అంశం. కానీ కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి గానీ, ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి గానీ వచ్చిన వ్యతిరేక ప్రతిస్పందన చింతనీయంగా ఉంది. కాల్పుల విరమణ ప్రసక్తే లేదనీ, మావోయిస్టులు ఆయుధాలు విడిచిపెట్టకుండా వారితో శాంతి చర్చలు జరిపే అవకాశం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ , ఛత్తీస్ గఢ్ ఉపముఖ్యమంత్రి- రాష్ట్ర హోంమంత్రి విజయ్ శర్మ ప్రకటించారు. ఎటువంటి షరతులు లేకుండా శాంతి చర్చలు జరపడానికి ప్రభుత్వం సిద్ధమని విజయ్ శర్మ గారు పదే పదే చేసిన ప్రకటనలకు భిన్నంగా కాల్పుల విరమణ ప్రకటించకుండానే మావోయిస్టులు ఆయుధాలు విడిచిపెట్టాలని షరతు పెట్టారు. నిజానికి మా పార్టీ నాయకత్వంలో విప్లవోద్యమం తెలంగాణ, ఛత్తీస్ గఢ్ లకు పరిమితమైలేదు. దేశవ్యాప్తంగా దాదాపు 16 రాష్ట్రాల్లో మా పార్టీ పని చేస్తోంది. అందువల్ల శాంతి చర్చల విషయంలో కేంద్ర ప్రభుత్వ హోంమంత్రి అమిత్ షా ప్రతిస్పందించాల్సి వుంది. ఆయన ప్రతిస్పందిస్తే ఉపయోగం ఉంటుంది. మా పార్టీ 2002 నుంచే శాంతి చర్చల పట్ల తన వైఖరిని ప్రకటిస్తూ వచ్చింది. 2004లో ప్రజల, ప్రజాస్వామికవాదుల డిమాండ్ మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మా పార్టీతో చర్చలు జరిపినప్పటికీ వాటిని చివరి వరకు కొనసాగించకుండా చర్చల నుంచి ఏకపక్షంగా వైదొలిగింది. ఆనాడు ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే పరిమితమైంది. కానీ 2010లో దేశంలోని పౌరసమాజం, ప్రజాస్వామికవాదుల విజ్ఞప్తి మేరకు మా పార్టీ కేంద్రకమిటీ వైపు నుంచి కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలు జరిపేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి చర్చల కోసం కృషి చేస్తున్న మా పార్టీ అధికార ప్రతినిధి కామ్రేడ్ ఆజాద్ ను కుట్రపూరితంగా పట్టుకుని హత్య చేసింది. ఈ చర్చల ప్రక్రియలో భాగంగానే పశ్చిమ బెంగాల్ లో మా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ రాంజీ (మల్లోజుల కోటేశ్వర్లు)ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేసాయి. శాంతి చర్చల ప్రక్రియను భగ్నం చేసాయి. ఆనాటి నుంచి ఈనాటి వరకు శాంతి చర్చల విషయంలో మా పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. మా పార్టీ ఎల్లప్పుడూ శాంతి చర్చలకు సిద్ధంగానే ఉంది. కానీ కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి ఎన్నడూ అలాంటి ప్రయత్నాలు చేయలేకపోవడం చింతనీయం. నేడు ఆపరేషన్ కగార్ లో మా పార్టీ నాయకత్వం-కేడర్లతో పాటు పెద్ద సంఖ్యలో ఆదివాసుల్ని హత్య చేయడమే కాకుండా మా పార్టీకీ, ఆదివాసుల అస్తిత్వానికి పెనుసవాలు ఎదురైన మాట వాస్తవమే. కానీ ఇందువల్లనే మా పార్టీ శాంతి చర్చలపై పత్రికా ప్రకటనలు గుప్పిస్తోందని గోదీ మీడియా చేస్తున్న విష ప్రచారంలో ఇసుమంత కూడా వాస్తవం లేదు. బాధ్యత కలిగిన ఈ దేశవాసుల నుంచి వచ్చిన ప్రస్తావనను మేము హృదయపూర్వకంగా స్వీకరిస్తూ, వారికి ధన్యవాదాలు తెలుపుతూ వారికి నేను ఒక మెసేజ్ పంపాను. దానినే వారు పత్రిక ప్రకటనగా విడుదల చేసారు. అదే మార్చి 28న (2025) విడుదలైన పత్రికా ప్రకటన. తెలంగాణలో ప్రత్యేకించి అనేక వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు, శాంతికాముకులు సభలు, సమావేశాలు, సదస్సుల ద్వారా శాంతి చర్చలకు అనుకూల వాతావరణాన్ని ఏర్పరచేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నారు. వీరిపై అర్బన్ నక్సల్స్ ముద్ర వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది సరైంది కాదు. తెలంగాణ ప్రభుత్వానికి (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ఉండడం వలన) శాంతి చర్చల గురించి ముందు నుంచి తెలిసి వుండడం వలన శాంతి చర్చల ప్రస్తావనకు వెంటనే అనుకూలంగా స్పందించింది. కాల్పులు విరమించి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేసారు. కాకతాళీయంగా అదే సమయంలో జరుగుతున్న భారత రాష్ట్ర సమితి (బీ.ఆర్.ఎస్.) రజతోత్సవ సభలకు హాజరైన లక్షలాది మంది ప్రజలను ఉద్దేశించి ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగిన ప్రశ్నకు జవాబుగా మావోయిస్టులతో చర్చల జరపాలని ప్రజలు నినదించారు. నేడు దేశంలో లక్షలాది మంది ప్రజలు శాంతి చర్చలను కోరుకుంటున్నారు. అంతర్జాతీయంగా పలు దేశాల్లో వివిధ మావోయిస్టు పార్టీల, ప్రజాస్వామిక సంస్థలతో పాటు కార్మికులు, రైతాంగం, మధ్యతరగతి ప్రజలు కూడా మన దేశంలో మావోయిస్టులతో మోదీ ప్రభుత్వం శాంచర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నేను ఏప్రిల్ 25న రెండవ ప్రకటన విడుదల చేసాను. శాంతి చర్చలకు నేను విడుదల చేసిన ప్రకటనలను మా పార్టీ బలహీనతగా గోదీ మీడియా విష ప్రచారం చేయడం వారి కార్పొరేట్ స్వభావాన్నే మరోసారి బహిర్గతం చేసింది తప్ప మరొకటి కాదు. ఇకపోతే, నా 2వ ప్రకటనకు ప్రతిస్పందనగా గౌరవనీయులు బండి సంజయ్, విజయ్ శర్మల ప్రతిస్పందనలో మాట్లాడిన విషయాలు చింతనీయం. వాటిలో ఏమాత్రం వాస్తవాలు లేవు. రాజ్యహింసకు ప్రతిస్పందనగానే మా పార్టీ సాయుధ పోరాటానికి దిగిందనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వమే చట్టాన్ని ఉల్లంఘిస్తూ మావోయిస్టులను, ఆదివాసీ- గైరాదివాసీ ప్రజలను వందలాది మందిని హత్య చేసింది. చేస్తోంది. మే 7వ తేదీన కర్రెగుట్టల్లో ప్రభుత్వ సాయుధ బలగాలు పాశవికంగా నిర్వహించిన హత్యాకాండలో 22 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. దీంతో కర్రెగుట్టల ఆపరేషన్ లో అమరులైనవారి మా కామ్రేడ్స్ సంఖ్య 26కు చేరుకుంది. ఒక వైపు చర్చల ప్రక్రియ కొనసాగుతుండగా ఈ విధంగా హత్యాకాండ కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండించాల్సిందిగా దేశవాసులకు, ప్రజాస్వామికవాదులకు విజ్ఞప్తి చేస్తున్నాం. నిజానికి తుపాకులు పట్టుకునే వారిని కాల్చిచంపే అధికారాన్ని ఏ చట్టమూ ప్రభుత్వానికి ఇవ్వలేదు. ఈ వాస్తవాన్ని వారు కప్పిపెట్టేందుకు, సత్యాన్ని తలకిందులు చేసేందుకు పడరాని పాట్లు ఎందుకు పడుతున్నారో వారికే తెలియాలి, కానీ ఇందులో వారు ఎన్నడూ సఫలం కాలేరు. ఇక మేము ఆయుధాలను వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసే విషయానికి వస్తే ఈ విషయంపై మా పార్టీలో ఏ ఒక్కరో నిర్ణయం తీసుకోలేరు. మా పార్టీ ప్రజాస్వామికంగా పని చేసే పార్టీ. ఆపరేషన్ కగార్ లో లక్షలాది మంది పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలు మా ఉద్యమ ప్రాంతాలను చుట్టిముట్టి వున్న స్థితిలో మా పార్టీలో కనీసం కోర్ అయినా సమావేశమై ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం లేకుండా పోతోంది. అందువల్లనే సమయావధితో కూడిన కాల్పుల విరమణను నేను ప్రతిపాదించాను. ప్రజలకు గానీ, మా పార్టీ కేడర్లకు గానీ రక్షణ లేని పరిస్థితుల్లో ఆయుధాలు విడిచిపెట్టి ప్రభుత్వంతో చర్చలకు రావడం అసాధ్యమని పేర్కొన్నాను. కనుక రెండు పక్షాల నుంచి కాల్పుల విరమణ ప్రకటిస్తే మా పార్టీ కేంద్ర నాయకత్వం / కోర్ కలుసుకుని చర్చించుకుని. అన్ని విషయాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం లబిస్తుంది. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్థం చేసుకుని ఇప్పటికైనా సమయావధితో కూడిన కాల్పుల విరమణ ప్రకటించి మా పార్టీతో శాంతి చర్చలకు అంగీకరించాల్సిందిగా కోరుతున్నాను. ఈ విషయాన్ని మా పార్టీ దండకారణ్య ఉత్తర్ - పశ్చిమ్ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జ్ కామ్రేడ్ రూపేష్ పత్రికా ప్రకటనల ద్వారా, లెటర్స్ ద్వారా ఛత్తీస్ గఢ్ ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ కి తెలియజేసాడు. వీటిపై ఎప్పటికప్పుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా బ్రీఫింగ్ చేస్తూనే ఉన్నాడు. అయినప్పటికీ ఏవిధంగానైనా మా పార్టీని మార్చి 31, 2026 నాటికి నిర్మూలించే లక్ష్యంతో ఆపరేషన్ కగార్ ను మోదీ ప్రభుత్వం కొనసాగిస్తున్నది. అయితే ఈ లక్ష్యాన్ని అది సాధించడం అసాధ్యమని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేస్తున్నాను. కాల్పులు విరమణ చేస్తే మావోయిస్టుల బలపడతారని మోదీ ప్రభుత్వం, గోదీ మీడియా ప్రచారం చేస్తున్నాయి. ఇది వాస్తవం కాదు. ఏ దేశంలోనయినా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలే విప్లవకారులు బలపడేందుకు పునాది కల్పిస్తాయి. సమాజంలో భూమి సమస్య, ఆకలి, పేదరికం, సామాజిక ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, మహిళ సమస్య, దళిత సమస్య (అంటరానితనం), కుల సమస్య, జాతుల సమస్య తదితర మౌలిక సమస్యలున్నంత వరకూ ఈ పునాది ఉంటుంది. ప్రభుత్వ విధానాలు ప్రజలకు అనుకూలంగా ఉంటే విప్లవకారులు బలపడే అవకాశముండదు. మా పార్టీ ముందుకు తెచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే శాంతి చర్చలు జరపి, సమస్యలకు సరైన పరిష్కారాలను కనుగొని ఒక ఒప్పందానికి వస్తే విప్లవోద్యమ ప్రాంతాల్లో రాజ్యహింసకు, మా సాయుధ పోరాటానికి పునాది లేకుండా పోతుంది. శాంతి చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి గౌరవనీయులైన మోదీ గారి ప్రభుత్వం సముఖమా, కాదా, స్పష్టం చేయాలి. ఈ సందర్భంగా ఆపరేషన్ కగార్ ను ఆపేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి శాంతి చర్చలు జరపాల్సిందిగా మోదీ ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముందుకు రావాల్సిందిగా భారతదేశవాసులకు, విప్లవ, ప్రగతిశీల, ప్రజాస్వామికవాదులకు, శాంతికాముకులకు జర్నలిస్టులకు, సామాజిక సంస్థలకు, కార్యకర్తలకు, ఆదివాసీ శ్రేయోభిలాషులకు, అంతర్జాతీయ విప్లవ, ప్రజాస్వామిక శక్తులకు మా పార్టీ విజ్ఞప్తి చేస్తోంది.??

RNI NO.APTEL/2012/53127
తెలంగాణ వాణి
గురువారం 15-05- 2025




## చిరు వ్యాపారుల బతుకులను ఛిద్రం చేయద్దు

**మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ**


**హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( మే 14) :

ఓరుగల్లు నగరంలోని చిరు వ్యాపారుల వ్యాపార సముదాయాలను కూల్చినందుకు నిరసనగా ఆ పేదల పక్షాన భారత రాష్ట్ర సమితి పార్టీ బుధవారం రోజున వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అందగత్తెల కోసం చిరు వ్యాపారుల జీవితాలను ఆగం చేయొద్దని అన్నారు.చిరు వ్యాపారుల చట్టం ప్రకారం వాళ్లకి హక్కులు,రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ పదేండ్ల పాలనలో, మాజీ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ హయాంలో ఓరుగల్లు పట్టణంలో వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.చిరు వ్యాపారుల సముదాయాలను ఆధునికరించడం,వసతులను కల్పించడం జరిగిందని వివరించారు.చిరు వ్యాపారులకు రుణాలు సైతం అందించడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి పెద్దల పై ప్రేమ చిరు వ్యాపారులపై ప్రతాపం చూపుతోందని విమర్శించారు.చిరు వ్యాపారులపై కాంగ్రెస్ ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు, పోలీసుల దౌర్జన్యం నశించాలని నినదించారు.చిరు వ్యాపారుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు.ఓరుగల్లు చరిత్రను విశ్వవ్యాప్తం చేయడానికి మేము వ్యతిరేకం కాదు కానీ అందగత్తలు ఇస్తున్నారని అమాయకుల జీవితాలను ఆగం చేయొద్దని కోరుతున్నామన్నారు.పండ్ల వ్యాపారులు, చాయ డబ్బాలు, పాన్ షాపులు ఇలా చిన్నచిన్న ఉపాధి కార్మికుల జీవితాలను ఆగం చేశారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చిరు వ్యాపారుల జీవితాలతో ఆడుకుంటుంది, ఆగం చేస్తోందన్నారు.కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని,కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు.హామీల అమలు మరిచి పేదలపై దౌర్జన్యం, కూల్చివేతలు చేస్తోందన్నారు.దివ్యాంగురాలైన మహిళ స్వయం ఉపాధి పొందుతూ డబ్బా పెట్టుకుంటే దాన్ని కూడా కూల్చేశారన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు రోజుల గడివిస్తున్నాం రెండు రోజుల్లోగా కూలగొట్టిన చిరు వ్యాపారుల సముదాయాలను పునర్ నిర్మించాల్సిందే అని,అనంతరం ఎంజీఎం కూడలిలో చిరు వ్యాపారుల కోసం ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్, కార్పొరేటర్లు మరుపల్లి రవి, సిద్ధం రాజు, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, ఇమ్మడి లోహితా రాజు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, మేకల బాబు రావు, తండమల్ల వేణు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు నయీమొద్దీన్, జానకీరాములు, రామ్మూర్తి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

## కరేజ్, కాంపాసన్ ,

## కమిట్ మెంట్ తో మహిళలు ముందుకు సాగాలి



తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, ములుగు, (మే -14 ):

కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ తో మహిళలు ముందుకు సాగాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క) అన్నారు.వరల్డ్ హెరిటేజ్ దేవాలయంగా యునెస్కో వారిచే గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని బుధవారం 35 దేశాలకు చెందిన ప్రతినిధులతో కూడిన ప్రపంచ సుందరీమణుల టీమ్ సందర్శించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరిష జిల్లా అధికారులు, టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీమణుల బృందానికి గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య కళాకారుల ప్రదర్శన ద్వారా ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. దేవాలయంలోకి చేరుకున్న సుందరీమణుల ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్ర ముగ్ధులయ్యారు.ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుచీర / పట్టు పరికిణిలు కట్టుకొని తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగా రామప్ప ఆలయం ప్రపంచ సుందరిమణులు సందర్శించారు.ఆలయానికి సంబంధించిన చిత్రాలను సెల్ ఫోన్ లలో ఫోటోలు తీసుకున్నారు.ప్రపంచ సుందరిమణుల పర్యటన సజావుగా జరిగేలా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేకంగా పర్యవేక్షించారు.అనంతరం రామప్ప ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద తెలంగాణ సాహిత్య అకాడమీ మరియు భాషా సాంస్కృతిక శాఖ వారి రాణి రుద్రమదేవి వేషధారణలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీమతి అలేఖ్య పుంజరి ఆధ్వర్యంలో కాకతీయ రాజుల పరిపాలన చారిత్రాత్మక అంశాలను నృత్య రూపం, రంజిత్ పేరణి నృత్య కళా బృందం వారిచే పేరణి నృత్యం, 65 మంది పేరణి కళాకారులతో సత్యం

## వివాహ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



ఎల్లారెడ్డి: మే14 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి మండలంలోని పోతులగడ్డ తండాలో మాజీ సర్పంచ్ ధనావత్ పూల్ సింగ్ కుమారుడు ధనావత్ సంతోష్ వివాహ వేడుక పోతులగడ్డ తండాలో ఘనంగా నిర్వహించబడింది. అదే విధంగా, ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలగౌడ్ కళ్యాణ మండపంలో తిమ్మాపూర్‌కు చెందిన ఎల్లారెడ్డి సొసైటీ సిబ్బంది సాయిబాబా వివాహం ఎంతో వైభవంగా జరగింది.

ఈ వివాహ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు మాజీ జెడ్పిటిసి సభ్యుడు సామెల్, తిమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి తదితరులు కూడా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహ వేడుకల్లో పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని కొత్త దంపతులకు అభినందనలు తెలిపారు.

## సాతెల్లి గ్రామానికి చెందిన

## దొంగతనాల నిందితురాలు అరెస్ట్




ఎల్లారెడ్డి మే14 తెలంగాణ వాణి ప్రతినిధి

యెల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నెంబర్లు 66/2025, 97/2025 మరియు 98/2025 కేసులలో దొంగతనాలకు సంబంధించి ప్రధాన నిందితురాలిగా సాతెల్లి గ్రామానికి చెందిన నీరడి మంజుల (45) , భర్త: సాయిలు, కులం: ముదిరాజ్ ను బుధవారం యెల్లారెడ్డి పట్టణంలోని డైలీ మార్కెట్ సమీపంలో దొంగతనానికి సంబంధించిన ఆభరణాలు అమ్మేందుకు వచ్చిన సమయంలో పట్టుకోవడం జరిగింది.నమ్మదగిన సమాచారం మేరకు నిందితురాలిని అరెస్ట్ చేసి, పంచాయితీ సభ్యుల సమక్షంలో విచారణ చేయగా, సాతెల్లి గ్రామంలో జరిగిన క్రింది మూడు దొంగతనాలను తాను చేసినట్లు ఒప్పుకుంది:1. క్రైం నెం. 66/2025 %-% తేదీ: 03-04-2025 ఫిర్యాదుదారు పసుపుల అనిత దేవుడికి మొక్కు కోసం యాదగిరిగుట్ట వెళ్లిన సమయంలో, ఆమె ఇంట్లో ఉన్న బంగారు కమ్మలు మరియు ముక్కుపుడక చోరీకి గురయ్యాయి. 2. క్రైం నెం. 97/2025 %-% తేదీ: 09-05-2025ఫిర్యాదుదారు దుద్దుల దుర్గయ్య ఇంట్లో ఐదు తులాల వెండి కడియం మరియు రూ.10,000 నగదు చోరీకి గురయ్యాయి. 3. క్రైం నెం. 98/2025 తేదీ: 09-05-2025ఫిర్యాదుదారు మంగలి కిషన్ ఇంట్లో 20 తులాల వెండి పట్టీలు, ఒక జత బంగారు చెవి కమ్మలు మరియు రూ.13,000 నగదు దొంగతనానికి గురయ్యాయి. ఈ కేసుల దర్యాప్తులో భాగంగా నిందితురాలినుంచి ఒక జత బంగారు కమ్మలు, 20 తులాల వెండి పట్టీలు,ఐదు తులాల వెండి కడియం,రూ.12,000 నగదుస్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. నిందితురాలిని బుధవారం నాడే అరెస్ట్ చేసి, న్యాయస్థానానికి హాజరుపర్చి రిమాండ్‌కు తరలించబడింది.ఈ కేసును దర్యాప్తు చేసి, నిందితురాలిని పట్టుకోవడం లో చాకచక్యంతో పనిచేసిన ఎల్లారెడ్డి ఎస్సై మహేష్, కానిస్టేబుల్ ఇద్రిస్ మరియు హెూంగార్డు ప్రసాద్ గార్లను జిల్లా పోలీసు అధికారి అభినందించారు.

## పలు వివాహ వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

ఎల్లారెడ్డి మే14 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ మరియు తిమ్మాపూర్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుఈ సందర్భంగా వారు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , చూడ సంజీవులు, శివనగర్ రవి, భాగేష్, మరియు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## మల్లాయి పల్లి గ్రామ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి మే14 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక శ్రద్ధతో ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధుల సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 15 లక్షలు మల్లాయి పల్లి గ్రామం కొరకు గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ పనులు చేపట్టడం జరిగిందని, త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎఎంసి చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా మల్లాయపల్లి గ్రామ అధ్యక్షులు కుర్మ అశోక్, సంజీవ్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, ఎల్లన్న వెంకన్న, యూత్ అధ్యక్షులు దత్తు సీనియర్ నాయకులు గ్రామ సీనియర్ నాయకులు గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొని ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ఎల్లారెడ్డి మే14 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం గుర్జాల్ గ్రామంలో బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.13 లక్షల నిధులతో నిర్మించనున్న 150 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, "రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోదాముల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఈ గోదాం గ్రామ స్థాయిలో అనేకమంది రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గాంధారి ఎఎంసి చైర్మన్, గాంధారి టౌన్ అధ్యక్షులు, గుర్జాల్ గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యుల సలహా మేరకే మందులను, టాబ్లెట్లను వాడాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.



ఆదిలాబాద్, మే : 14 ( తెలంగాణ వాణి ప్రతినిధి

మారుమూల ఆదివాసి గ్రామాలలో ఉంటున్న ప్రజలకు వైద్య సేవలను అందించాలని సద్దుదేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున బోథ్ మండలం పట్నాపూర్ గ్రామం నందు జిల్లా వైద్యశాఖ మరియు నిర్మల్ స్వప్న సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాలు నడుము స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ, వైద్య బృందం తో రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. ముఖ్యంగా ఈ వైద్య శిబిరం నందు జనరల్ మెడిసిన్, యూరాలజీ, గైనకాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం చే చికిత్స నిర్మల్ స్వప్న మల్టీస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో వైద్య చికిత్సలను అందజేయడం జరిగింది.ఈ వైద్య శిబిరం నందు బోథ్ మండలం పట్నాపూర్, ఇన్కర్పల్లి, సుర్దాపూర్ మేడిగుడ్ గ్రామ ల నుండి దాదాపు 250 మంది ఆదివాసి ప్రజలు వైద్య శిబిరం నందు పాల్గొని వైద్య చికిత్సలను పొందడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన తర్వాతనే మందులను, టాబ్లెట్లను, గోలీలను వాడాలని సూచించారు. అనవసరంగా జ్వరం టాబ్లెట్లు, నొప్పి టాబ్లెట్లను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలందరూ వైద్య చికిత్సలను పొంది ఉచితంగా మందులను మాత్రమే వాడాలన్నారు. అనవసరంగా చిన్న సమస్యలకే మందులను వాడి లేని సమస్యలను కొనితెచ్చుకోకూడదు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎలాంటి వైద్య సహకారం వచ్చిన ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలని బాబాలను, మూఢనమ్మకాలను, చెట్ల మందులను వాడడం శ్రేయస్కరం కాదని సూచించారు. అదేవిధంగా ఆదివాసీలు గంజాయి కి దూరంగా ఉండాలని, గంజాయిని పండించడం వాడటం వ్యాపారం చేయడం వల్ల సమాజం నష్టపోతుందని అదేవిధంగా దానికి బానిస ఆయన కుటుంబాలు రోడ్డున పడతాయని తెలియజేశారు. ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాలు జరగకుండా సరైన వయస్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు కారణమై ప్రాణనష్టం సంభవిస్తుందని తెలిపారు. వాహనం నడిపే సమయంలో రోడ్డు నియమాలను సక్రమంగా పాటిస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలని, ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలకు యువతకు వివరించారు. సైబర్ క్రైమ్ ప్రస్తుతం ఆన్లైన్ నందు జరుగుతున్న మోసాలు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఫ్రెండ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ఇలాంటివి జరుగుతున్న సందర్భంలో అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా డయల్ 100 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ హండ్రెడ్ సంప్రదించాలని జిల్లా పోలీసు యంత్రాంగం నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కేటాయించిన ప్రదేశాలలో విధులను నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని సరైన వయస్సు వచ్చిన తర్వాత వారికి త్వరలోనే లైసెన్స్ మేళాను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అర్హత ఉన్న వారు ప్రభుత్వ విధివిధానాల ప్రకారం లైసెన్సులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బూత్ సీఐ ఏ వెంకటేశ్వర్ రావు, ఎస్సై ఎల్ ప్రవీణ్, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ రవీంద్ర ప్రసాద్, ఏ జి పి పంతం శంకర్, డాక్టర్లు శశికాంత్, స్వప్న, మల్లేష్, సచిన్ బాబు, ధ్రువన్ కుమార్, రాహుల్, దినేష్, బోథ్ పీహెచ్సీ వైద్య సిబ్బంది, బోథ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరాం ను

## మర్యాదపూర్వకంగా కలిసిన లింగమయ్యా

ఎల్లారెడ్డి మే14 తెలంగాణ వాణి ప్రతినిది

కామారెడ్డి జిల్లా కేంద్రనికి విచ్చేసిన తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు కోదండరాం ను కామారెడ్డి జిల్లా బీసీ విద్యార్థి వీ భాగం ప్రధాన కార్యదర్శి లింగమయ్య కామారెడ్డి జిల్లా నందు ఆర్%ఉ%బి విశ్రాంతి భవనంలో పూల బొకే తో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం అలాగే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలియజేశారు.

## శిక్షణ ద్వారా నైపుణ్యత అభ్యసన సామర్థ్యం పెంపందించుకోవాలి:

**జిల్లా పాలనాధికారి రాజర్షి షా**



ఆదిలాబాద్, మే : 14 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

పట్టణం లోని డైట్ కళాశాల, బొక్కలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల -2 లలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు పరిశీలన.బుధవారం పట్టణం లోని డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలు, భోధన నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం, జీవన నైపుణ్యాల పెంపు కొరకై 5 రోజుల జిల్లా స్థాయి వృత్తంతర శిక్షణా లో భాగంగా డైట్ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించి శిక్షణలో నేర్చుకున్న ఆరు మండలాల ఉపాధ్యాయులు వివిధ అంశాల పై శిక్షణలో నేర్చుకుంటున్న అంశాల పై నేరుగా అడిగి తెలుసుకున్నారు.గుణాత్మక విద్య నైపుణ్యత శిక్షణా తరగతులు పరిశీలించిన అనంతరంకలెక్టర్ మాట్లాడుతూ నిన్నటి నుండి 17 వ తేదీ వరకు 5 రోజులపాటు సాగే ఈ శిక్షణలో జిల్లా రిసోర్స్ పర్సన్ లు మండల రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు మంచి విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు.గుణాత్మక విద్య శిక్షణ ద్వారా విద్యార్థులకు తరగతి గదుల్లో అభ్యాసన భయం పోగొట్టి మరింత ప్రతిభ, ఫలితాలు సాధించేలా విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు.అన్ని మండలాల 349 మంది ఉపాధ్యాయులతో జరుగుతున్న ఉపాధ్యాయ నైపుణ్యత శిక్షణ తరగతులను. కలెక్టర్ పరిశీలించి, పలువురు ఉపాధ్యాయులను పాఠశాలలో జరుగుతున్న బోధన అంశాల పై సవివరంగా ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పనిచేస్తే మరింత మెరుగైన విద్య అందించవచ్చునని అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో గత 3 సంవత్సరాల నుండి ఇంగ్లీష్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని, ప్రతీ ఒక్కరూ ఇంగ్లీష్ లో ప్రతీ సబ్జెక్టు పై ప్రావీణ్యం పొంది విద్యార్థులకు బోధన చేయాలని తెలిపారు.పదవ తరగతి విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలననుసరించిన పద్ధతులు 7,8,9 తరగతులలో అనుసరించాలని పేర్కొన్నారు.అనంతరం బొక్కలగుడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల -2 ను సందర్శించి రిసోర్స్ పర్సన్, ఉపాధ్యాయులు మొబైల్ షాప్ లో సెల్ ఫోన్లు ఎలా కొనాలి అన్న దానిపై స్క్రిప్ట్ ద్వారా ప్రదర్శించిన తీరును కలెక్టర్ తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్,ఏ. ఎం. ఓ.శ్రీకాంత్,సుజిత్ ఖాన్, అజయ్, ప్రోగ్రాం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో నూతన

## గనుల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలి

**చెన్నూరు ఎమ్మెల్యే వివేక్-**

మందమర్రి టౌన్ మే 14 (తెలంగాణ వాణి విలేకరి)

తెలంగాణకు తల మాణిక మైన సింగరేణి ఒకప్పు డు లక్షలాది ఉద్యోగులతో విరసిల్లిందని నేడు గనుల మూసివేతతో సింగరేణి ప్రాంతం మనుగడ ప్రశ్నర్థకంగా మారిందని సింగరేణిలో నూతన గనుల ఏర్పాటుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందని చెన్నూరు ఎమ్మె ల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. మందమర్రి మున్సిపాలిటిలోని 18 వ వార్డు గాంధీ నగర్ లో బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కొత్త గనులు తీసుకొచ్చేందుకు ప్రణాళి కలు రూపొందించాలని, కొత్త గనులు తీసుకురాక పోతే సింగరేణి సంస్థ మను గడ కోల్పోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.బొగ్గు నిల్వలు లేవని బొగ్గు గనులు మూ సివేస్తూ కొత్త గనులు తీసుకో రాకపోతే కార్మికుల శాతం తగ్గుతుందని,బొగ్గు గనుల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొనవద్దని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలిపిందని సీఎండీ తనతో అన్నారని తెలిపారు. సింగరేణి సంస్థకు అర్మెంట్ అయిన గనులకు కేంద్ర ప్రభుత్వానికి 18 శాతం టాక్స్ సింగరేణి సంస్థ చెల్లిస్తుందని గుర్తుచేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు తేనెటీగల పెంపకం శిక్షణ

మందమర్రి టౌన్ మే 14 (తెలంగాణ వాణి విలేకరి)

కమ్యూనిటీ డెవలప్ మెంట్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మందమర్రి ఏరియాలోని సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలు, భూ నిర్వాసి తులకు, సింగరేణి ఉద్యో గుల పిల్లలకు, నిరుద్యోగ యువతకు,పరిసర ప్రాంత యువతి యువకులకు సింగరేణి సేవా సమితి సభ్యులకు, తేనెటీగల పెంపకం పై శిక్షణ కార్యక్ర మం నిర్వహించనుందని ఏరియా పి ఎం శ్యామ్ సుందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేనెటీగల పెంపకం వలన పర్యావరణ అభివృద్ధి జరిగి జీవవై విద్యం పరాగ సంపర్గానికి దోహదం చేస్తుందని అదేవిధంగా స్థానిక కమ్యూ నిటీలకు స్థిరమైన ఆదాయ వన రును అందిస్తుందని సూచిం చారు.ఈ ప్రతిపా దిత తేనెటీగల పెంపకం శిక్షణ ఉచితంగా ఉంటుం దని, ఏరియా లో ని ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమై నదని ఈ దరఖాస్తులను ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల పర్సనల్ డిపార్టు మెం ట్ లోని సింగరేణి సేవా సమితి/కమ్యూని కేషన్ సెల్ నందు సమర్పించవ లసిందిగా తెలియజేశారు.

## ప్రభుత్వం నోటిపై చేసిన వరి విత్తనాలనే వినియోగించేలా అవగాహన కల్పించాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్, మే 14 :(తెలంగాణ వాణి ప్రతినిధి)

ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన (గుర్తించబడిన) వరి విత్తనాలనే జిల్లా రైతులు వినియోగించేలా క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, హెూసింగ్ ఏ.ఈలు, ఎపిఓలు, సహకార శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఖరీఫ్ పంటల సాగు ప్రణాళిక, అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తన నిల్వలు, లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణ, రేషన్ (ఆహార భద్రత) కార్డుల పరిశీలన, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి, వన మహెూత్సవం, రాజీవ్ యువశక్తి దరఖాస్తుల పరిశీలన తదితర అంశాల ప్రగతిని కలెక్టర్ ఒక్కో మండలం వారీగా సమీక్షిస్తూ, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసారి ఖరీఫ్ లో జిల్లా వ్యాప్తంగా 5.62 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని అంచనా కాగా, అందులో ఒక్క వరి పంటనే 4.37 లక్షల ఎకరాలలో సాగు చేసే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## వివాహ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి: మే14 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి మండలంలోని పోతులగడ్డ తండాలో మాజీ సర్పంచ్ ధనావత్ పూల్ సింగ్ కుమారుడు ధనావత్ సంతోష్ వివాహ వేడుక పోతులగడ్డ తండాలో ఘనంగా నిర్వహించబడింది. అదే విధంగా, ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలగౌడ్ కళ్యాణ మండపంలో తిమ్మాపూర్‌కు చెందిన ఎల్లారెడ్డి సొసైటీ సిబ్బంది సాయిబాబా వివాహం ఎంతో వైభవంగా జరిగింది.ఈ వివాహ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు మాజీ జెడ్పిటిసి సభ్యుడు సామెల్, తిమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి తదితరులు కూడా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహ వేడుకల్లో పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని కొత్త దంపతులకు అభినందనలు తెలిపారు.

## సాతెల్లి గ్రామానికి చెందిన దొంగతనాలు ,నిందితురాలు అరెస్ట్

ఎల్లారెడ్డి మే14 తెలంగాణ వాణి ప్రతినిధి

యెల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నెంబర్లు 66/2025, 97/2025 మరియు 98/2025 కేసులలో దొంగతనాలకు సంబంధించి ప్రధాన నిందితురాలిగా సాతెల్లి గ్రామానికి చెందిన నీరడి మంజుల (45) , భర్త: సాయిలు, కులం: ముదిరాజ్ ను బుధవారం యెల్లారెడ్డి పట్టణంలోని డైలీ మార్కెట్ సమీపంలో దొంగతనానికి సంబంధించిన ఆభరణాలు అమ్మేందుకు వచ్చిన సమయంలో పట్టుకోవడం జరిగింది.నమ్మదగిన సమాచారం మేరకు నిందితురాలిని అరెస్ట్ చేసి, పంచాయితీ సభ్యుల సమక్షంలో విచారణ చేయగా, సాతెల్లి గ్రామంలో జరిగిన క్రింది మూడు దొంగతనాలను తాను చేసినట్లు ఒప్పుకుంది:1. క్రైం నెం. 66/2025 %- తేదీ: 03-04-2025ఫిర్యాదుదారు పసుపుల అనిత దేవుడికి మొక్కు కోసం యాదగిరిగుట్ట వెళ్లిన సమయంలో, ఆమె ఇంట్లో ఉన్న బంగారు కమ్మలు మరియు ముక్కుపుడక చోరీకి గురయ్యాయి. 2. క్రైం నెం. 97/2025 %-% తేదీ: 09-05-2025ఫిర్యాదుదారు దుద్దుల దుర్గయ్య ఇంట్లో ఐదు తులాల వెండి కడియం మరియు రూ.10,000 నగదు చోరీకి గురయ్యాయి. 3. క్రైం నెం. 98/2025 %-% తేదీ: 09-05-2025ఫిర్యాదుదారు మంగలి కిషన్ ఇంట్లో 20 తులాల వెండి పట్టీలు, ఒక జత బంగారు చెవి కమ్మలు మరియు రూ.13,000 నగదు దొంగతనానికి గురయ్యాయి. ఈ కేసుల దర్యాప్తులో భాగంగా నిందితురాలినుంచి ఒక జత బంగారు కమ్మలు, 20 తులాల వెండి పట్టీలు,ఐదు తులాల వెండి కడియం,రూ.12,000 నగదుస్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. నిందితురాలిని బుధవారం నాడే అరెస్ట్ చేసి, న్యాయస్థానానికి హాజరుపర్చి రిమాండ్‌కు తరలించబడింది.ఈ కేసును దర్యాప్తు చేసి, నిందితురాలిని పట్టుకోవడం లో చాకచక్యంతో పనిచేసిన ఎల్లారెడ్డి ఎస్సై మహేష్, కానిస్టేబుల్ ఇద్రిస్ మరియు హోంగార్డు ప్రసాద్ గార్లను జిల్లా పోలీసు అధికారి అభినందించారు.

## పలు వివాహ వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

ఎల్లారెడ్డి మే14 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ మరియు తిమ్మాపూర్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుఈ సందర్భంగా వారు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , చూడ సంజీవులు, శివనగర్ రవి, భాగేష్, మరియు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## మల్లాయి పల్లి గ్రామ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి మే14 తెలంగాణ వాణి ప్రతినిధి


ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక శ్రద్ధతో ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధుల సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 15 లక్షలు మల్లాయి పల్లి గ్రామం కొరకు గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ పనులు చేపట్టడం జరిగిందని, త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎఎంసి చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా మల్లాయపల్లి గ్రామ అధ్యక్షులు కుర్మ అశోక్, సంజీవ్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, ఎల్లన్న వెంకన్న, యూత్ అధ్యక్షులు దత్తు సీనియర్ నాయకులు గ్రామ సీనియర్ నాయకులు గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొని ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ఎల్లారెడ్డి మే14 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం గుర్జాల్ గ్రామంలో బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.13 లక్షల నిధులతో నిర్మించనున్న 150 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, "రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోదాముల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఈ గోదాం గ్రామ స్థాయిలో అనేకమంది రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గాంధారి ఎఎంసి చైర్మన్, గాంధారి టౌన్ అధ్యక్షులు, గుర్జాల్ గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరాం ను మర్యాదపూర్వకంగా కలిసిన లింగమయ్యా



ఎల్లారెడ్డి మే14 తెలంగాణ వాణి ప్రతినిది

కామారెడ్డి జిల్లా కేంద్రనికి విచ్చేసిన తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు కోదండరాం ను కామారెడ్డి జిల్లా బీసీ విద్యార్థి వీ భాగం ప్రధాన కార్యదర్శి లింగమయ్య కామారెడ్డి జిల్లా నందు ఆర్%ఉ%బి విశ్రాంతి భవనంలో పూల బొకే తో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం అలాగే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలియజేశారు.

# వైద్యుల సలహా మేరకే మందులను, టాబ్లెట్లను వాడాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .



ఆదిలాబాద్, మే : 14 ( తెలంగాణ వాణి ప్రతినిధి

మారుమూల ఆదివాసి గ్రామాలలో ఉంటున్న ప్రజలకు వైద్య సేవలను అందించాలని సద్దుదేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున బోథ్ మండలం పట్నాపూర్ గ్రామం నందు జిల్లా వైద్యశాఖ మరియు నిర్మల్ స్వప్న సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాలు నడుము స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ, వైద్య బృందం తో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముఖ్యంగా ఈ వైద్య శిబిరం నందు జనరల్ మెడిసిన్, యూరాలజీ, గైనకాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం చే చికిత్స నిర్మల్ స్వప్న మల్టీస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో వైద్య చికిత్సలను అందజేయడం జరిగింది.ఈ వైద్య శిబిరం నందు బోథ్ మండలం పట్నాపూర్, ఇన్కర్పల్లి, సుర్దాపూర్ మేడిగుడ్ గ్రామ ల నుండి దాదాపు 250 మంది ఆదివాసి ప్రజలు వైద్య శిబిరం నందు పాల్గొని వైద్య చికిత్సలను పొందడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన తర్వాతనే మందులను, టాబ్లెట్లను, గోలీలను వాడాలని సూచించారు. అనవసరంగా జ్వరం టాబ్లెట్లు, నొప్పి టాబ్లెట్లను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలందరూ వైద్య చికిత్సలను పొంది ఉచితంగా మందులను మాత్రమే వాడాలన్నారు. అనవసరంగా చిన్న సమస్యలకే మందులను వాడి లేని సమస్యలను కొనితెచ్చుకోకూడదు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎలాంటి వైద్య సహకారం వచ్చిన ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలని బాబాలను, మూఢనమ్మకాలను, చెట్ల మందులను వాడడం శ్రేయస్కరం కాదని సూచించారు. అదేవిధంగా ఆదివాసీలు గంజాయి కి దూరంగా ఉండాలని, గంజాయిని పండించడం వాడటం వ్యాపారం చేయడం వల్ల సమాజం నష్టపోతుందని అదేవిధంగా దానికి బానిస ఆయన కుటుంబాలు రోడ్డున పడతాయని తెలియజేశారు. ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాలు జరగకుండా సరైన వయస్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు కారణమై ప్రాణనష్టం సంభవిస్తుందని తెలిపారు. వాహనం నడిపే సమయంలో రోడ్డు నియమాలను సక్రమంగా పాటిస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలని, ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలకు యువతకు వివరించారు. సైబర్ క్రైమ్ ప్రస్తుతం ఆన్లైన్ నందు జరుగుతున్న మోసాలు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఫ్రెండ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ఇలాంటివి జరుగుతున్న సందర్భంలో అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా డయల్ 100 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ హండ్రెడ్ సంప్రదించాలని జిల్లా పోలీసు యంత్రాంగం నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కేటాయించిన ప్రదేశాలలో విధులను నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని సరైన వయస్సు వచ్చిన తర్వాత వారికి త్వరలోనే లైసెన్స్ మేళాను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అర్హత ఉన్న వారు ప్రభుత్వ విధివిధానాల ప్రకారం లైసెన్సులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బూత్ సీఐ ఏ వెంకటేశ్వర్ రావు, ఎస్సై ఎల్ ప్రవీణ్, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ రవీంద్ర ప్రసాద్, ఏ జి పి పంతం శంకర్, డాక్టర్లు శశికాంత్, స్వప్న, మల్లేష్, సచిన్ బాబు, ధ్రువన్ కుమార్, రాహుల్, దినేష్, బోథ్ పీహెచ్సీ వైద్య సిబ్బంది, బోథ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ ద్వారా నైపుణ్యత అభ్యసన సామర్థ్యం పెంపందించుకోవాలి:

### జిల్లా పాలనాధికారి రాజర్షి షా

ఆదిలాబాద్, మే : 14 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

పట్టణం లోని డైట్ కళాశాల, బొక్కలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల -2 లలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు పరిశీలన.బుధవారం పట్టణం లోని డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలు, భోధన నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం, జీవన నైపుణ్యాల పెంపు కొరకై 5 రోజుల జిల్లా స్థాయి వృత్తంతర శిక్షణా లో భాగంగా డైట్ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించి శిక్షణలో నేర్చుకున్న ఆరు మండలాల ఉపాధ్యాయులు వివిధ అంశాల పై శిక్షణలో నేర్చుకుంటున్న అంశాల పై నేరుగా అడిగి తెలుసుకున్నారు.గుణాత్మక విద్య నైపుణ్యత శిక్షణా తరగతులు పరిశీలించిన అనంతరంకలెక్టర్ మాట్లాడుతూ నిన్నటి నుండి 17 వ తేదీ వరకు 5 రోజులపాటు సాగే ఈ శిక్షణలో జిల్లా రిసోర్స్ పర్సన్ లు మండల రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు మంచి విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు.గుణాత్మక విద్య శిక్షణ ద్వారా విద్యార్థులకు తరగతి గదుల్లో అభ్యాసన భయం పోగొట్టి మరింత ప్రతిభ, ఫలితాలు సాధించేలా విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు.అన్ని మండలాల 349 మంది ఉపాధ్యాయులతో జరుగుతున్న ఉపాధ్యాయ నైపుణ్యత శిక్షణ తరగతులను. కలెక్టర్ పరిశీలించి, పలువురు ఉపాధ్యాయులను పాఠశాలలో జరుగుతున్న బోధన అంశాల పై సవివరంగా ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పనిచేస్తే మరింత మెరుగైన విద్య అందించవచ్చునని అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో గత 3 సంవత్సరాల నుండి ఇంగ్లీష్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని, ప్రతీ ఒక్కరూ ఇంగ్లీష్ లో ప్రతీ సబ్జెక్టు పై ప్రావీణ్యం పొంది విద్యార్థులకు బోధన చేయాలని తెలిపారు.ఈ శిక్షణా లో గైర్హాజర్ అయిన వారికి తప్పనిసరిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మొదటి, రెండవ విడతలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా భవిత సెంటర్, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆంగ్ల భాష,గణితం సబ్జక్ట్స్ పై విద్యార్థులకు మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదుల్లో లెర్నింగ్ లెవెల్ పెంపొందించాలని ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు.తెలుగు లాంటి లాంగ్వేజ్ పరీక్షల్లో విద్యార్థులు వెనుకపడకుండ చూసుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలననుసరించిన పద్ధతులు 7,8,9 తరగతులలో అనుసరించాలని పేర్కొన్నారు.అనంతరం బొక్కలగుడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల -2 ను సందర్శించి రిసోర్స్ పర్సన్, ఉపాధ్యాయులు మొబైల్ షాప్ లో సెల్ ఫోన్లు ఎలా కొనాలి అన్న దానిపై స్క్రిప్ట్ ద్వారా ప్రదర్శించిన తీరును కలెక్టర్ తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్,ఏ. ఎం. ఓ.శ్రీకాంత్,సుజిత్ ఖాన్, అజయ్, ప్రోగ్రాం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో నూతన గనుల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలి

### -చెన్నూరు ఎమ్మెల్యే వివేక్-

మందమర్రి టౌన్ మే 14 (తెలంగాణ వాణి విలేకరి)

తెలంగాణకు తల మాణిక మైన సింగరేణి ఒకప్పు డు లక్షలాది ఉద్యోగులతో విరసిల్లిందని నేడు గనుల మూసివేతతో సింగరేణి ప్రాంతం మనుగడ ప్రశ్నర్థకంగా మారిందని సింగరేణిలో నూతన గనుల ఏర్పాటుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందని చెన్నూరు ఎమ్మె ల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. మందమర్రి మున్సిపాలిటిలోని 18 వ వార్డు గాంధీ నగర్ లో బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కొత్త గనులు తీసుకొచ్చేందుకు ప్రణాళి కలు రూపొందించాలని, కొత్త గనులు తీసుకురాక పోతే సింగరేణి సంస్థ మను గడ కోల్పోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.బొగ్గు నిల్వలు లేవని బొగ్గు గనులు మూ సివేస్తూ కొత్త గనులు తీసుకో రాకపోతే కార్మికుల శాతం తగ్గుతుందని,బొగ్గు గనుల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొనవద్దని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలిపిందని సీఎండీ తనతో అన్నారని తెలిపారు. సింగరేణి సంస్థకు అర్టైంట్ అయిన గనులకు కేంద్ర ప్రభుత్వానికి 18 శాతం టాక్స్ సింగరేణి సంస్థ చెల్లిస్తుందని గుర్తుచేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు తేనెటీగల పెంపకం శిక్షణ

మందమర్రి టౌన్ మే 14 (తెలంగాణ వాణి విలేకరి)

కమ్యూనిటీ డెవలప్ మెంట్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మందమర్రి ఏరియాలోని సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలు, భూ నిర్వాసి తులకు, సింగరేణి ఉద్యో గుల పిల్లలకు, నిరుద్యోగ యువతకు,పరిసర ప్రాంత యువతి యువకులకు సింగరేణి సేవా సమితి సభ్యులకు, తేనెటీగల పెంపకం పై శిక్షణ కార్యక్ర మం నిర్వహించనుందని ఏరియా పి ఎం శ్యామ్ సుందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేనెటీగల పెంపకం వలన పర్యావరణ అభివృద్ధి జరిగి జీవవై విద్యం పరాగ సంపర్గానికి దోహదం చేస్తుందని అదేవిధంగా స్థానిక కమ్యూ నిటీలకు స్థిరమైన ఆదాయ వన రును అందిస్తుందని సూచిం చారు.ఈ ప్రతిపా దిత తేనెటీగల పెంపకం శిక్షణ ఉచితంగా ఉంటుం దని, ఏరియా లో ని ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమై నదని ఈ దరఖాస్తులను ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల పర్సనల్ డిపార్టు మెం ట్ లోని సింగరేణి సేవా సమితి/కమ్యూని కేషన్ సెల్ నందు సమర్పించవ లసిందిగా తెలియజేశారు.

## : సి అండ్ ఎండి చేతుల మీదుగా స్వర్ణోత్సవాల లోగో ఆవిష్కణ

మందమర్రి టౌన్ మే 14 (తెలంగాణ వాణి విలేకరి)

మందమర్రి పట్టణం లోని 1975 వ సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమైన సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల 2025 జూన్ నాటికి 50 సంవ త్సరాలు పూర్తి చేసుకుం టున్న సందర్భంగా బుధవారం సింగరేణి సి అండ్ ఎం డి ఎన్. బలరాం తన చేతుల మీదుగా పాఠశాల స్వర్ణో త్సవ లోగోను ఆవిష్కరణ చేశారు.పాఠశాలలో ఇప్పటివరకు సుమారు 40 వేలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసించి దేశ విదేశాలలో అనేక హోదా ల్లో స్థిరపడగా సింగరేణి సంస్థలో అనేకమంది విద్యార్థులు ఉన్నతాధి కారులుగా సేవలంది స్తున్నారని తెలిపారు.ఈ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, పది ఎకరాల స్థలంలో విశాల మైన ఆట స్థలము, చక్కటి త్రాగునీరు సౌకర్యము, ఉచిత మధ్యాహ్న భోజనం ప్రభుత్వం, వారిచే అంది స్తున్న ఉచిత పుస్త కాలు, దుస్తులు అనేక వసతు లతో కూడిన సైన్స్ ల్యాబ్, డిజిటల్ ల్యాబ్, లైబ్రరీ ,చ క్కటి వసతులతో కూడిన టాయిలెట్స్ ఈ పాఠశాల ప్రత్యేకతలని తెలిపారు. పాఠశాల 2025 జూన్ నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో స్వర్ణోత్స వాలను జరుపుకోనున్న నేపథ్యంలో పాఠశాల స్వర్ణో త్సవ లోగోను కొత్తగూడెం లో ఆవిష్కరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ సుందర్, ప్రధానో పాధ్యాయులు పురుషో త్తం, విద్యార్థులను అభి నందించారు. ఈ కార్యక్ర మంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ( పా) సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ కే. వెంకటేశ్వ ర్లు,సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి. శ్రీని వాస్ సంయుక్త కార్యదర్శి సునీల్ కుమార్, తదిత రులు పాల్గొన్నారు.

## విహెచ్పి బజరంగ్దళ్ ఆధ్వర్యంలో చత్రపతి శంభాజీ మహారాజ్ 368 వ జయంతి

ఎల్లారెడ్డి మే14 తెలంగాణ వాణి ప్రతినిధి

చత్రపతి శివాజీ మహారాజ్ పరాక్రమాన్ని పునికి పుచ్చుకున్న మహావీరుడు విదర్మియులు చిత్రహింసలు పెట్టిన ధర్మం మారని ధర్మ వీరుడు, దేశం కోసం, ధర్మం కోసం బలి దానమైన మహా పరాక్రమశాలి ( చావా పులి బిడ్డ ) శ్రీ చత్రపతి శంభాజీ మహారాజ్ గారి 368 వ జయంతి కార్యక్రమం ఎల్లారెడ్డి విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో బుధవారం ఎల్లారెడ్డి లోని గాంధీ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కమిటీ సభ్యులు అలాగే హిందూ బంధువులు పాల్గొన్నారు.

## కోటగిరిలో మరోసారి ఆందోళనకు దిగిన మహిళలు

కోటగిరి (తెలంగాణ వాణి)

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్న అంగన్వాడి టీచర్ సాయమ్మ ఆమె కూతురు స్వాతి, ఇంకా ఇతరులపై చర్యలు తీసుకోవాలని రెండో రోజు మహిళలు కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణానికి చేరుకొని రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ స్వాతి, సాయమ్మలు, వారి అనుచరులు కాలనీలో న్యూసెన్స్ సృష్టిస్తున్నారని, లేనిపోని నిరాధార ఆరోపణలతో ప్రతిసారి పోలీస్ స్టేషన్కు వెళ్లి కేసులు పెడుతూ ఇబ్బంది పలు చేస్తున్నారని అన్నారు. చీటికిమాటికి ప్రతి ఒక్క ఇంటిపై వీరవిహారం చేస్తూ కంటికి కునుకు లేకుండా, మనశ్శాంతి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తమ పేర్లు రాసి చనిపోతామని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపులు చేస్తున్నారన్నారు. సైకోలా వీరవిహారం చేస్తూ ప్రతి ఒక్కరికి ఇబ్బంది పాలు చేస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ప్రతి సారి కోటగిరి పోలీస్ స్టేషన్ , సిఐ ఆఫీస్ తో పాటు బోధన్ ఎసిపి తో పాటు నిజాంబాద్ సిపి అదే విధంగా కలెక్టర్ కార్యాలయంలో తప్పుడు ఫిర్యాదులు చేస్తూ దళిత కాలనీలో ప్రతి ఒక్కరిని హింసిస్తున్నారని అన్నారు. ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరడం జరిగింది. అనంతరం చౌరస్తా ప్రాంగణం నుంచి కోటగిరి పోలీస్ స్టేషన్ వరకు, ఫ్లెక్సీలతో భారీ ర్యాలీ నిర్వహించి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీఐ రుద్రూర్ , కోటగిరి ఎస్సై తో పాటు రుదురు ఎస్ఐలు అక్కడ చేరుకొని వారికి శాంతింప చేశారు. అనంతరం అక్కడి నుంచి బోధన్ ఏసిపి ఆఫీసుకు మహిళలందరికీ తరలించడం జరిగింది. బోధన్ ఎసిపి ఆఫీసులో ఇరువర్గాల వారికి పిలిపించి, కౌన్సిలింగ్ చేయనున్నట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో ఎస్సీ మహిళలు భారీగా పాల్గొన్నారు

## రెండవ రోజు కొనసాగిన శిక్షణ తరగతులు



నిజామాబాద్ మే 14: (తెలంగాణ వాణి ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణ ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి అశోక్ పర్యవేక్షణలో సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో కరిక్యులార్ అండ్ థెరపిక్ స్ట్రాటజీస్ ఫర్ సీడబ్ల్యూఎస్ఎన్ (చైల్డ్ విత్ స్పెషల్ నీడ్) అనే అంశంపై హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ తరగతులు రెండో రోజు కొనసాగాయి. సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం జిల్లా కో ఆర్డినేటర్ పడకంటి శ్రీనివాస్ రావ్ అధ్యక్షతన నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను డీఈవో అశోక్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ బలరాం నాయక్, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ (డీఆర్పీ)లు, మురళి, మమత, ప్రకాష్, రాజన్న రెండో రోజు శిక్షణ తరగతులను కొనసాగించారు. దివ్యాంగ విద్యార్థులకు సాధారణ తరగతి గదిలో సాధారణ విద్యార్థులతో పాటు విద్యా బోధనపై అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ అసిస్టెంట్స్, ఎస్జీటీ ప్రత్యేక ఉపాధ్యాయులు, ఇక్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ (ఐఈఆర్పీ)పాల్గొన్నారు.

సినీ వినోదం

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

## స్టోరీని మార్చేసిన లోకేష్



లోకేష్ కనకరాజ్.. ప్రస్తుతం సౌత్ ఇండియాలో మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్లలో ఒకడు. ఖైదీ, విక్రమ్ లాంటి చిత్రాలతో అతను తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్నాడు. ప్రస్తుతం అతను సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా రూపొందిస్తున్న కూలీ సినిమాపై అంచనాలు మామూలుగా లేవు. అక్కినేని నాగార్జున, ఉపేంద్ర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం.. కోలీవుడ్లో తొలి వెయ్యి కోట్ల సినిమా అవుతుందనే అంచనాలు కూడా ఉన్నాయి. ఐతే రజినీతో సినిమా ఓకే అయినపుడు లోకేష్ ఆయనకు చెప్పిన ఇది కాదట. ముందు సూపర్ స్టార్‌కు ఓ కథ చెబితే.. ఆయనకు చాలా నచ్చిందని.. కానీ రెండు నెలల తర్వాత వెళ్లి ఆయనకు వేరే కథ చెప్పానని లోకేష్ తెలిపాడు. ముందు అనుకున్న కథ రజినీకి చాలా నచ్చినప్పటికీ.. ఆయనతో వేరే కథ చేస్తే బాగుంటుందని కూలీ స్క్రిప్టు రాశానని.. తాను కథ మార్చినా అభ్యంతర పెట్టకుండా రజినీ ఈ సినిమా చేశాడని లోకేష్ తెలిపాడు. కూలీ సినిమా చేస్తూ ప్రతి రోజూ రజినీ నుంచి జీవిత పాఠాలు నేర్చుకున్నట్లు లోకేష్ తెలిపాడు. తాను కూలీ లాంటి మల్టీస్టారర్ మూవీని ఆర్ఆర్ఆర్ తరహాలో మూడేళ్లు తీయలేనని.. ఎనిమిది నెలల్లోనే ఈ చిత్రం పూర్తయిందని.. ఐతే ఈ సినిమాలో కీలక పాత్రలు చేస్తున్న ఆర్టిస్టులందరికీ వేరే సినిమా చేయకుండా అదే లుక్‌లో ఉండాలని మాత్రం షరతు పెట్టానని లోకేష్ తెలిపాడు. తన తర్వాతి చిత్రం ఖైదీ-2నే అని ఖరారు చేసిన లోకేష్.. దాని తర్వాత విక్రమ్-2 ఉంటుందన్నాడు. విజయ్‌తో లియో-2 కూడా చేయాల్సి ఉందని, అలాగే రోలెక్స్ పాత్రతో స్టాండ్ అలోన్ మూవీకి కూడా ఐడియా రెడీ అయిందని లోకేష్ తెలిపాడు.

...................

జూ2

...................

జూ4

## ఆ దర్శకుడు.. ఎనిమిదేళ్లకు మళ్లీ

తొలి సినిమాతో ప్రతిభ చాటిన దర్శకుడికి అవకాశాలకు లోటు

## మోహన్ లాల్ అరుదైన రికార్డు..

కేరళ సినిమాల ఆల్ టైం కలెక్షన్ల రికార్డులు తీస్తే.. అందులో మోహన్ లాల్ పేరు చాలా చోట్ల కనిపిస్తుంది. అక్కడ దశాబ్దాల నుంచి ఆయన ఇండస్ట్రీ హిట్లు కొడుతూనే ఉన్నారు. తన రికార్డులను తనే అధిగమించడం.. వేరే వాళ్ల రికార్డులనూ బద్దలు కొట్టడం ఆయనకు అలవాటైన విషయం. కేవలం నెల వ్యవధిలో రెండు భారీ బ్లాక్ బస్టర్లు ఇవ్వడం.. రికార్డులను సవరించడం ఆయనకే చెల్లింది. మార్చి నెలాఖర్లో వచ్చిన 'ఎల్-2: ఎంపురాన్'కు డివైడ్ టాక్ వచ్చినా సరే.. భారీ వసూళ్లు రాబట్టి మలయాళ సినిమాకు రూ.300 కోట్ల క్లబ్బును పరిచయం చేసింది. ఇంకో నెల రోజుల్లోపే పెద్దగా అంచనాలు లేకుండా వచ్చిన మోహన్ లాల్ మరో సినిమా 'తుడరుమ్' అద్భుతమైన టాక్ తెచ్చుకుని వసూళ్ల మోత మోగిస్తూ సాగిపోతోంది. విడుదలైన మూడు వారాలకు కూడా ఈ సినిమా జోరు తగ్గట్లేదు. 'తుడరుమ్' తాజాగా కేరళలో ఆల్ టైం హైయెస్ట్ గ్రాసర్ రికార్డును అందుకుంది. ఓవరాల్ కలెక్షన్ల రికార్డు 'ఎంపురాన్'దే కాగా.. ఇప్పుడు కేరళ వరకు అత్యధిక వసూళ్ల ఘనతను 'తుడరుమ్' సొంతం చేసుకుంది. ఈ చిత్రం ఇప్పటిదాకా కేరళలో రూ.90 కోట్ల వసూళ్లు రాబట్టింది. 2023లో వచ్చిన '2018' రూ.89 కోట్లతో నెలకొల్పిన రికార్డు ఇప్పుడు బద్దలైంది. 'ఎంపురాన్' రూ.86 కోట్లతో '2018' రికార్డుకు చేరువగా వచ్చినప్పటికీ త్రుటిలో రికార్డు కోల్పోయింది. కానీ 'తుడరుమ్' మూడో వారంలోనూ నిలకడగా వసూళ్లు సాధిస్తూ రికార్డును సొంతం చేసుకుంది. ఈ సినిమా ఓవరాల్ వసూళ్లు రూ.180 కోట్లకు చేరువగా ఉన్నాయి.

.........................




## ప్రభాస్, ఎన్టీఆర్‌లతో నటించలేను



కెరీర్లో ప్రస్తుత దశలో తాను రెబల్ స్టార్ ప్రభాస్, యంగ్ టైగర్ ప్రభాస్ లాంటి హీరోలతో నటించలేనంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు కమెడియన్ వెన్నెల కిషోర్. గత కొన్నేళ్లలో ఈ స్టార్ హీరోల రేంజ్ పెరిగిపోయిందని.. ఇమేజ్ మారిపోయిందని.. అలాంటి హీరోల సినిమాలో తనకు సరైన క్యారెక్టర్లు రాయడం సాధ్యం కాదని కిషోర్ తెలిపాడు. తాను అలాంటి స్టార్ల సినిమాల్లో హీరోల ఫ్రెండు పాత్రలు చేయాల్సి ఉంటుందని.. కానీ వాళ్ల ఇమేజ్ మారిన దృష్ట్యా తాను కామెడీ చేయలేనని.. వారి సినిమాల్లో తాను ఊరికే నిలబడి చూడడం తప్ప చేసేదేమీ లేదని అతను పేర్కొన్నాడు. 'సింగిల్' సినిమాలో తన పాత్రకు వస్తున్న స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేసిన కిషోర్.. మంచి కామెడీ టైమింగ్ ఉన్న శ్రీ విష్ణు వల్లే తన పాత్ర కూడా హైలైట్ అయిందని చెప్పాడు. 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' సినిమా ప్రమోషన్లకు రాకపోవడం గురించి, దాని చుట్టూ నెలకొన్న వివాదం గురించి వెన్నెల కిషోర్ స్పందించాడు. "ఆ సినిమా విషయంలో తప్పు జరిగింది. నిజానికి నేనెప్పుడూ దర్శకుడిని కథ అడగను. ఏమో ఒకవేళ అడిగితే.. 'కమెడియన్‌వి నీకు కూడా కథ చెప్పాలా' అనే ఎక్స్‌ప్రెషన్ ఇస్తారేమో అని భయం. అందుకే నా ట్రాక్ వరకు చెబితే చాలంటా. ఆ సినిమా విషయంలోనూ అదే జరిగింది. దీంట్లో నాది చిన్న ఇన్వెస్టిగేటివ్ పాత్ర అని చెప్పారు. 7 రోజుల కాల్ షీట్స్ అడిగారు. అనన్య నాగళ్లతో పాటు మరో కుర్రాడు మెయిన్ లీడ్ అని చెప్పారు. ఆ పాత్ర నేను చేసి వచ్చాక గెటప్ శీను ఫోన్ చేసి ఈ సినిమాలో హీరో నువ్వేనట కదా అని అడిగాడు. దర్శకుడికి ఫోన్ చేసి అడిగితే అలాంటిదేమీ లేదన్నాడు.

ఉండదు. సినిమా ఓ మోస్తరుగా ఆడితే చాలు.. నిర్మాతలు క్యూ కట్టేస్తుంటారు. ఫస్ట్ ఛాన్స్ అందుకోవడమే కష్టం కానీ.. రెండో సినిమా కోసం పెద్దగా ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. కానీ ఒక యువ దర్శకుడు మాత్రం తొలి సినిమాతో మెప్పి... రెండో

## నాకా.. మృణాల్‌తో పెళ్లా?



టాలీవుడ్లో బాగా లో ప్రొఫైల్ మెయింటైన్ చేసే హీరోల్లో సుమంత్ ఒకడు. అతను మీడియా, సోషల్ మీడియాలో అస్సలు కనిపించడు. దీనికి తోడు చాలా ఏళ్ల నుంచి తన సినిమాలు కూడా సరిగా ఆడకపోవడంతో లైమ్ లైట్లో లేకుండా పోయాడు. తన ఫిల్మ్, పర్సనల్ లైఫ్ గురించి పెద్దగా చర్చ ఉండదు. ఐతే సుమంత్ ఇప్పుడు 'అనగనగా..' అనే ఓ ఇంట్రెస్టింగ్ మూవీతో ప్రేక్షకులను పలకరించబోతున్నాడు. ఈ నెల 15 నుంచి ఈటీవీ విన్‌లో ఈ సినిమా నేరుగా స్ట్రీమ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో మీడియాకు వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు సుమంత్. ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. మృణాల్ ఠాకూర్‌తో సుమంత్ పెళ్లంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం గురించి అడిగితే అతను షాకైపోయాడు. ఒక హీరో, హీరోయిన్ కొంచెం సన్నిహితంగా ఉన్న ఫొటో కనిపిస్తే చాలు.. జనాలు రకరకాల కథలు అల్లేస్తారు. అలాగే సుమంత్, మృణాల్ కలిసి ఉన్న ఫొటో చూసి ఇలాంటి ప్రచారానికే తెర తీశారు. దీని గురించి సుమంత్ క్లారిటీ ఇచ్చాడు. తాను మృణాల్‌తో కలిసి 'సీతారామం' సినిమా చేశానని.. ఆ టైంలో ప్రమోషన్ల సందర్భంగా దిగిన ఫొటో అదని.. అంతకుమించి పర్సనల్‌గా తమ మధ్య ఏమీ లేదని సుమంత్ స్పష్టం చేశాడు. తమ గురించి ఇలాంటి ప్రచారం జరుగుతోందని తనకు తెలియదంటూ షాకయ్యాడు సుమంత్. ఇక తనకు సినిమాలు తప్ప ఏమీ తెలియదని.. ఉన్న సినిమాలేవో చేసుకుంటూ.. సంపాదించిన డబ్బులను జాగ్రత్తగా ఇన్వెస్ట్ చేసుకుంటూ సింపుల్‌గా జీవితాన్ని గడిపేస్తానని సుమంత్ తెలిపాడు.

.........................

మేడం టుస్సాడ్ మ్యుజియంలో తన మైనపు బొమ్మ ఆవిష్కరణ కోసం ఇప్పటికే లండన్ లో ఉన్న రామ్ చరణ్ నిన్న దాన్ని పూర్తి చేసుకున్నాడు. ఇవాళ ఆర్ఆర్ఆర్ ఈవెంట్ లో భాగం పంచుకోబోతున్నాడు.

## కల్ట్ కోసం కట్టెడు జాగ్రత్తలు



విశ్వక్ సేన్ కొత్త సినిమా కల్ట్ ఓపెనింగ్ ఈ రోజు జరిగింది. దర్శకుడిగా ఫలక్ నుమా దాస్, దాస్ కా ధమ్కీ తర్వాత ఇది మూడో ప్రయత్నం. చాలా మంది కొత్త నటీనటులను దీని ద్వారా పరిచయం చేయబోతున్నాడు. ఆడిషన్లకే ఎక్కువ సమయం పట్టింది. సంగీత దర్శకుడిగా రవి బస్రూర్ ని తీసుకోవడం దగ్గరి నుంచి తరుణ్ భాస్కర్ ని డైలాగులు రాయడానికి ఒప్పించడం వరకు విశ్వక్ చాలా జాగ్రత్తలు తీసుకున్నాడు. ముందు డైరెక్షన్ మాత్రమే చేద్దామనుకున్నాడు. కానీ ఒక ముఖ్యమైన పాత్రకు ఇమేజ్ ఉన్న నటుడు దొరక్కపోవడంతో ఆ బాధ్యతా తనే తీసుకున్నాడు. నలభైకి పైగా కొత్త మొహాలను టాలీవుడ్ ఈ కల్ట్ లో చూడబోతోంది. చూస్తుంటే తన గత సినిమాల్లో టెక్నికల్ గా జరిగిన లోపాలను విశ్వక్ సేన్ గుర్తించి దానికి అనుగుణంగానే అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. లైలా విషయంలో ఎంత దారుణమైన తప్పు జరిగిందంటే ఏకంగా ప్రేక్షకులకు సారీ చెప్పాల్సి వచ్చింది. అంతకు ముందు గామి, గ్యాంగ్స్ అఫ్ గోదావరి, దాస్ కా ధమ్కీ మొదలైనవి వినడానికి బాగున్న కంటెంట్లే. కానీ దర్శకుల ఎగ్జిక్యూషన్ లో జరిగిన తప్పుల వల్ల ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయాయి. అందుకే ఈసారి సాలిడ్ గా సపోర్ట్ తీసుకుని రంగంలోకి దిగుతున్నాడు విశ్వక్. ప్రయోగం చేస్తూనే కమర్షియల్ ఎలిమెంట్స్ మిస్ కాకుండా స్క్రిప్ట్ రాసుకున్నాడట. విశ్వక్ సేన్ చేసిన మరో మంచి పని మలయాళం, తమిళ, కన్నడ డబ్బింగుల జోలికి వెళ్ళకపోవడం. ఊరికే ఖర్చు తప్ప ఆ భాషల అనువాదాలు వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని గుర్తించి తెలివిగా జాపనీస్, స్పానిష్, ఇంగ్లీష్ కు పరిమితం చేయడం మంచి ఆలోచన.

.........................

## ముగ్గురు స్టార్ల కలయిక

కాంబోలు సెట్ చేయడంలో, అరుదైన కలయికలు చేసి చూపించడంలో రాజమౌళి తర్వాతే ఎవరైనా. ఇవాళ లండన్ లో ఆర్ఆర్ఆర్ లైవ్ కన్సర్ట్ జరగబోతోంది. రాయల్ ఆల్బర్ట్ హాల్ లో భారీ ప్రేక్షకుల మధ్య జరిగే ఈ గ్రాండ్ ఈవెంట్ కి రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్, జక్కన్నతో పాటు పలువురు కీలక సభ్యులు హాజరు కాబోతున్నారు. అసలు విశేషం ఇది కాదు. వీళ్ళతో పాటు సూపర్ స్టార్ మహేష్ బాబు జట్టు కట్టనున్నాడు. ఈ మేరకు అక్కడికి చేరుకున్నట్టు లేటెస్ట్ అప్డేట్. ఒకే పార్టీలో ఈ ముగ్గుర్ని చూశాం కానీ బయట పబ్లిక్ స్టేజిని పంచుకోవడం మాత్రం ఇదే మొదటిసారని చెప్పాలి. అందుకే స్పెషల్ కానుంది. ఎస్ఎస్ఎంబి 29లో నటించడం వల్లే మహేష్ హాజరుకు కారణం కావొచ్చు కానీ నిజానికి అవసరం లేదనుకుంటే డ్రాప్ అవ్వొచ్చు. కానీ ఆర్ఆర్ఆర్ ని ఇష్టపడిన సాటి హీరోగా తన ప్రెజెన్స్ మరింత గ్లామర్ ని తీసుకొస్తుందని భావించి ఎస్ చెప్పారు. ఈవెంట్ కి సంబందించిన లైవ్ కవరేజ్ మనకు చూసే అవకాశం లేదు కానీ ఫోటోలు, వీడియోలు వచ్చేస్తాయి కాబట్టి అక్కడ చూసుకోవచ్చు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి ఆధ్వర్యంలో జరగబోయే ఈ మ్యూజికల్ గ్రాండియర్ గతంలో జరిగిన బాహుబలి తరహాలోనే లైవ్ ఆర్కెస్ట్రాతో ఉంటుంది. నాటు నాటు పాటను ప్రత్యక్షంగా ఎలా రికార్డింగ్ చేశారో చూడొచ్చు. ఇలాంటి జ్ఞాపకాలు ఫ్యాన్స్ కు ప్రత్యేకంగా గుర్తుండిపోతాయి.

## గర్ల్ ఫ్రెండ్ ఎప్పుడు వస్తుంది

సౌత్ లోనే కాదు బాలీవుడ్ లోనూ మంచి డిమాండ్ ఎంజాయ్ చేస్తున్న హీరోయిన్ రష్మిక మందన్న. యానిమల్, పుష్ప 2 ది రూల్, ఛావాతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్లు అందుకున్నాక సల్మాన్ ఖాన్ సికందర్ రూపంలో తనకు మొదటి షాక్ తగిలింది. దానికి ఆమె కారణం కాకపోయినా గోల్డెన్ లెగ్ గా దూసుకుపోతున్న టైంలో కండల వీరుడిచ్చిన ఫ్లాప్ పంటి కింద రాయిలా అడ్డం పడింది. అందులోనూ తనది చనిపోయే పాత్ర కావడం అభిమానులను మరింత బాధ పెట్టింది. వచ్చే నెల 20 విడుదల కాబోయే కుబేరలో ధనుష్ సరసన కనిపించనుంది. శేఖర్ కమ్ముల దర్శకుడు కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఇదంతా ఓకే కానీ రష్మిక మందన్న టైటిల్ రోల్ పోషించిన ది గర్ల్ ఫ్రెండ్ రిలీజ్ గురించి ఎలాంటి అప్డేట్ లేకపోవడం ఫ్యాన్స్ ని ఆశ్చర్యపరుస్తోంది. ఎందుకంటే టీజర్ వచ్చి నాలుగు నెలలు దాటేసింది. విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ తో గత డిసెంబర్ లోనే లాంచ్ చేశారు. తర్వాత సైలెంట్ అయిపోయారు. చిలాసౌ, మన్మథుడు 2 ఫేమ్ రాహుల్ రవీంద్రన్ దీనికి దర్శకత్వం వహించారు. అల్లు అరవింద్ సమర్పకులుగా వ్యవహరించిన గర్ల్ ఫ్రెండ్ కి ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా ఉన్నారు. ఇటీవలే రిలీజైన శ్రీవిష్ణు సింగల్ నిర్మించిన గీతా ఆర్ట్స్ బ్యానర్ పైనే ఇది రూపొందింది. బడ్జెట్ భారీది కాకపోయినా, వివిఫెక్స్ అంతగా అవసరం లేకపోయినా ది గర్ల్